# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499



ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 12 | సంచిక : 216 | శుక్రవారం 27-12-2024 | పేజీలు : 8 | వెల-6




## తగ్గేదేలే నో బెనిఫిట్ !

### టికెట్ల రేట్ల పెంపు ఉండదు కుండబద్దలు కొట్టిన సీఎం

**తగిన బందోబస్తు ఉంటేనే సినిమా ఈవెంట్లకు అనుమతి ఇస్తామన్న సీఎం**

**బౌన్సర్ల విషయంలో కఠినంగా ఉంటానని హెచ్చరిక**

**అభిమానులను కంట్రోల్ చేయాల్సిన బాధ్యత సెలబ్రిటీలదేనని వ్యాఖ్య**

-మిగతా 2లో

సినీ ప్రముఖులతో కొనసాగుతున్న సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన ప్రకటన చేశారు.

సినిమాల బెనిఫిట్ షోలకు, టికెట్ల రేట్ల పెంపుకు ఇకపై అనుమతించబోమని ఆయన స్పష్టం చేశారు. ఈ అంశంపై అసెంబ్లీలో తాను, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన ప్రకటనలకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

### సినిమా వాళ్లకు వీడియోలు చూపించిన పోలీసులు

సినీ ప్రముఖులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో సినీ పరిశ్రమకు సంబంధించి ప్రభుత్వ వైఖరిని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మరోవైపు సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. తొక్కిసలాట ఘటన నేపథ్యంలో హీరో అల్లు అర్జున్ పై కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి బన్నీ ఒక రాత్రి చంచల్ గూడ జైల్లో కూడా గడిపారు. ఈ నేపథ్యం లో అల్లు అర్జున్ అరెస్ట్ ను కొందరు సినీ, రాజకీయ ప్రముఖులు తప్పుపట్టారు.

## టీడీపీ , జనసేనలు కేంద్రానికి గులాంగిరి చేస్తున్నాయి

**వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను కేంద్రం ఆదుకోవడం లేదన్న షర్మిల**

**మిట్టల్ స్టీల్ గురించి చంద్రబాబు చర్చిస్తున్నారని విమర్శ**

**వైజాగ్ స్టీల్ ను సెయిల్ లో విలీనం చేయాలని డిమాండ్**



కేంద్ర ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. 243 మంది పని చేసే కరా?టక స్టీల్ ప్లాంట్ కు పెద్ద మొత్తంలో నిధులు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వానికి... 26 వేల మంది పని చేసే వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను ఆదుకోవడానికి మాత్రం మనసు రావడం లేదని దుయ్యబట్టారు. ఇద్దరు ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్న జేడీఎస్ రూ. 15 వేల కోట్ల నిధులు రాబట్టిందని... కేంద్రంలోని ఎన్డీయేకు ఊపిరి పోసిన టీడీపీ, జనసేన పార్టీలు మాత్రం కేంద్రానికి గులాంగిరి చేస్తున్నాయని విమర్శించారు.

-మిగతా2లో

## హైదరాబాద్‌లో పలు వివాహాలకు హాజరైన సీఎం

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ హైదరాబాదులో పలు వివాహాలకు హాజరయ్యారు. మంత్రి టీజీ భరత్ కుమార్తె వివాహానికి హాజరైన సీఎం చంద్రబాబు... ప్రముఖ వ్యాపారవేత్త లింగమనేని రమేశ్ కుమారుడు శ్రీనిష్ పెళ్లిలోనూ సందడి చేశారు. నూతన వధూవరులు ఐశ్వర్య, శ్రీనిష్ లకు ఆశీస్సులు అందజేశారు. ఈ పెళ్లికి తన అర్ధాంగి నారా భువనేశ్వరితో కలిసి వచ్చిన చంద్రబాబు... కొత్త దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా, లింగమనేని రమేశ్ కుమారుడి వివాహానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా సతీసమేతంగా విచ్చేశారు. పవన్, అన్నా లెజినోవా దంపతులు నూతన వధూవరులకు దీవెనలు అందజేశారు. ఏపీ బీజేపీ చీఫ్, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కూడా ఈ పెళ్లి వేడుకలో దర్శనమిచ్చారు.



**లింగమనేని రమేశ్ కుమారుడి వివాహానికి సతీసమేతంగా హాజరైన సీఎం చంద్రబాబు**

**కొత్త దంపతులకు శ్రీనిష్, ఐశ్వర్యలకు ఆశీస్సులు**

**వివాహ వేడుకకు హాజరైన పవన్, అన్నా లెజినోవా**

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూత



**దేశం దుఃఖిస్తోంది...**

**మన్మోహన్ మృతిపై ప్రధాని మోదీ స్పందన**

**భారతదేశ విశిష్ట నేతల్లో ఒకరంటూ మోదీ ట్వీట్**

**దేశ ఆర్థికరంగంపై బలమైన ముద్ర వేశారని కితాబు**

వివరాలు 2లో



## జగన్ ఆఫీస్ వద్ద హైటెన్షన్

**పులివెందుల జగన్ క్యాంపు కార్యాలయంలో స్వల్ప ఉద్రిక్తత..**

**ప్రజా దర్బార్ కు పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు..**

**ప్రజలు భారీగా తరలిరావడంతో తోపులాట..**

**తోపులాట చోటుచేసువడంతో చేతికి పని చెప్పిన పోలీసులు..**

**క్యూ లైన్ ఏర్పాటు చేసినా తోపులాట..**

**గంటల పాటు జగన్ కలిసేందుకు నిరీక్షిస్తున్న జనం**

వివరాలు 2 లో



## అస్వస్థతకు గురైన సోనియా గాంధీ

**అస్వస్థతకు గురైన కాంగ్రెస్ మాజీ అధినేత్రి**

**కర్ణాకలోని బెళగావిలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాలు**

**తల్లి వెంటే ఉన్న ప్రియాంక గాంధీ**

కాంగ్రెస్ పార్టీ మాజీ అధినేత్రి, రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీ అస్వస్థతకు గురయ్యారు. అస్వస్థత కారణంగా ఆమె కరా?టకలోని బెళగావిలో జరుగుతున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాలకు దూరమయ్యారు.

'నవ సత్యాగ్రహ బైఠక్' పేరిట నిర్వహిస్తున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాలకు సీడబ్ల్యూసీ సభ్యులతో పాటు, శాశ్వత ఆహ్వానితులు, ప్రత్యేక ఆహ్వానితులు, రాష్ట్రాల పీసీసీ అధ్యక్షులు, మాజీ సీఎంలు, పార్లమెంటరీ పార్టీ ఆఫీస్ బేరర్లు... ఇలా దాదాపు 200 మంది కాంగ్రెస్ నేతలు ఈ సమావేశాల్లో పాల్గొంటున్నారు.

అయితే, సోనియా అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న నేపథ్యంలో, ప్రియాంక గాంధీ తల్లి వెంటే ఉన్నారు. సోనియా కోలుకుంటే ప్రియాంక కూడా ఈ సమావేశాలకు హాజరవుతారని తెలుస్తోంది. కాగా, రాహుల్ గాంధీ ఈ సమావేశాలకు హాజరయ్యారు.

## గ్రూప్-1 ఫలితాలకు హైకోర్ట్ గ్రీన్ సిగ్నల్



**రిజర్వేషన్ల అంశం తేలేవరకు ఫలితాలు ప్రకటించకుండా చూడాలని పిటిషన్లు**

**హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన పలువురు అభ్యర్థులు**

**విచారించి.. పిటిషన్లను కొట్టివేసిన హైకోర్టు**

వివరాలు 2లో

# తగ్గేదేలే..నో బెన్ఫిట్!

ముందస్తు అనుమతులు, తగిన బందోబస్తు ఉంటేనే సినిమా ఈవెంట్లకు అనుమతి ఇస్తామని చెప్పారు. శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని అన్నారు. బౌన్సర్ల విషయంలో కూడా ఇకపై కఠినంగా ఉంటానని చెప్పారు.

సినీ పరిశ్రమకు తాము వ్యతిరేకం కాదని రేవంత్ స్పష్టం చేశారు. ఉద్దేశ పూర్వకంగా కేసులు పెట్టలేదని చెప్పారు. సినీ ఇండస్ట్రీ అభివ ృద్ధికి తమ ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని తెలిపారు. తెలంగాణలో షూటింగ్స్ కు మరిన్ని రాయితీలు ఇవ్వాలన్న విన్నపంపై కమిటీ వేస్తామని చెప్పారు. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజాన్ని టాలీవుడ్ ప్రమోట్ చేయాలని సూచించారు. సినిమా రిలీజ్, ఈవెంట్స్ సమయంలో అభిమానుల్ని కంట్రోల్ చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రిటీలదేని చెప్పారు. తెలంగాణ రైజింగ్ లో ఇండస్ట్రీ సోషల్ రెస్పాన్సిబిలిటీతో ఉండాలని అన్నారు. ఇన్వెస్ట్ మెంట్ల విషయంలో కూడా ఇండస్ట్రీ సహకరించాలని అన్నారు.

ఈ సందర్భంగా రాఘవేంద్రరావు మాట్లాడుతూ... అందరు సీఎంలు ఇండస్ట్రీని బాగా చూసుకున్నారని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా ఇండస్ట్రీని బాగా చూసుకుంటుందని తెలిపారు. ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా దిల్ రాజును నియమించడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వంపై



తమకు పూర్తి నమ్మకం ఉందని మురళీమోహన్ తెలిపారు. సంధ్య థియేటర్ ఘటన తమను బాధించిందని చెప్పారు. తెలుగు సినీ పరిశ్రమకు ఈరోజు శుభదినమని అల్లు అరవింద్ వ్యాఖ్యానించారు.

## టీడీపీ, జనసేనలు కేంద్రానికి గులాంగిరి చేస్తున్నాయి: షర్మిల

వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను ఆదుకోవాలని కోరుతూ 1,400 రోజులుగా కార్మికులు ఉద్యమాలు చేస్తుంటే సీఎం చంద్రబాబు మాత్రం ప్రధానితో మిట్టల్ స్టీల్ గురించి చర్చిస్తున్నారని షర్మిల విమర్శించారు.

మిట్టల్ పెట్టబోయే ప్లాంట్ కు ఇనుప ఖనిజం కొరత లేకుండా చూడాలని కోరుతున్నారని... ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను సెయిల్లో విలీనం చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని చెప్పారు. స్టీల్ ప్లాంట్ కు న్యాయం జరగకపోతే ఎన్డీయే నుంచి టీడీపీ, జనసేన బయటకు రావాలని డిమాండ్ చేశారు.

## జగన్ ఆఫీస్ వద్ద హైటెన్షన్..

పులివెందులలోని జగన్ క్యాంప్ ఆఫీస్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. జగన్ ను చూసేందుకు భారీగా ప్రజలు తరలిరావడంతో తోపులాట చోటు చేసుకుంది. దీంతో కంట్రోల్ చేసేందుకు పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. ఓ దశలో కార్యాలయ అద్దాలు సైతం పగిలిపోయాయి.

పులివెందుల జగన్ క్యాంపు ఆఫీస్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. జగన్ ను కలిసేందుకు ప్రజా దర్బార్ కు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. దీంతో తోపులాట చోటు చేసుకుంది. క్యూలైన్లు ఏర్పాటు చేసినా తోపులాట తగ్గలేదు. దీంతో పోలీసులు లాఠీఛార్జి చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో కిటికీ అద్దాలు సైతం ధ్వంసం అయ్యాయి.

# భవానీ దీక్షలు సందర్భంగా విజయవంతంగా బందోబస్తు నిర్వహించిన విజయవాడ పోలీసు కమిషనర్ ఎస్వి రాజశేఖర్ బాబు



**విజయవాడ చీఫ్ బ్యూరో డిసెంబర్ 26 పల్లె వెలుగు** విజయవాడ నగరంలో జరిగిన భవాని దీక్షల విరమణ ముగింపు సందర్భంగా గురువారం పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యాలయం నందు ఇతర జిల్లాల నుండి భవాని దీక్ష విరమణ బందోబస్త్ నిర్వహించడానికి వచ్చిన పోలీస్ అధికారులతో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఈ ఓ మాట్లాడుతూ.... ఈ భవాని దీక్షలు విజయవంతం చేయడం లో కీలకంగా వ్యవహరించిన పోలీస్ కమిషనర్ కు ధన్యవాదములు .తెలిపారు ఈ భవాని దీక్ష యాప్ వలన సూదూర ప్రాంతాల నుండి వచ్చిన భవాని భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అమ్మవారి దర్శనం ముగించుకుని విరుముడిని సమర్పించుకున్నారు. ఈ సారి ఎటువంటి చిన్న సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో కార్యక్రమం ముగిసిందని, భవాని దీక్ష విరమణ బందొబస్త్ కు వచ్చిన అధికారులందరికి క ృతజ్ఞతలు తెలిపారు

ఈ సందరరేగా నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ..... ఈ సారి భవాని దీక్షల కార్యక్రమం విజయవంతంఅవడానికి ముఖ్య కారణం హొల్డింగ్ ఏరియా, ఈవో గారికి మనం ఏది అయితే చెప్పామో దానికంటే బాగా హొల్డింగ్ ఏరియాలను ఏర్పాటు చేసారు కావున టెంపుల్ ఈ.ఓ.ని అధికారులను అభినందిస్తున్నాను, అదేవిధంగా ఈ క్రమంలో భవాని దీక్ష యాప్, చైల్డ్ మానిటరింగ్ సిస్టం యాప్, అస్త్రం మొదలైన యాప్ ల ద్వారా మానిటరింగ్ చేయడం వలన మరియు దర్శనాలను కొంచెం త్వరితగతిన ప్రారంబించడం వలన ఎక్కడా భవానీలు ఆగకుండా దర్శనం చేసుకున్నారు.

ఈ సారి కొత్తగా గిరిప్రధక్షణ అనంతరం రథం సెంటర్ నుండి వినాయక టెంపుల్ కు వచ్చి క్యూలైన్ లో కలవాలి కాని ఈ సారి రథం సెంటర్ వద్ద ఓపెన్ చేసి క్యూలైన్ లలోకి పంపడం వలన ఇంకా చాలా వరకు భక్తుల రద్దీ అనేది ఎక్కడా కనిపించలేదు. కమాండ్ కంట్రోల్ లో అన్ని శాఖల సిబ్బంది అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం వలన చాల విజయవంతం అయ్యింది. ఈ ఐదు రోజుల జరిగిన భవాని దీక్ష విరమణ నేపథ్యంలో భక్తుల రద్దీ ద ృష్ట్యా నగర ప్రజలకు ట్రాఫిక్ క్రమబద్ధీకరిస్తూ, ఎక్కడా కూడా దొంగతనాలు జరుగకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలకు అస్కారం లేకుండా అంకిత భావంతో, బాధ్యతగా విధులు నిర్వహించి, భవానిదీక్ష విరమణ కార్యక్రమానికి విజయ వంతంగా నిర్వహించుటలో తోడ్పాటు నందించిన దేవాదాయశాఖ, రెవిన్యూ, వివిధ ప్రభుత్వ శాఖలవారికి మరియు ప్రజా ప్రతినిధులకు, స్వఛరేద సంస్థల వారికి, భవానీ భక్తులకు, మీడియా ప్రతినిధులకు మరియు అన్ని విభాగాల వారికి, వివిధ జిల్లాల నుండి వచ్చిన పోలీస్ అధికారులకు, లోకల్ పోలీసు అధికారులు మరియు సిబ్బందికి హ ృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు.

అనంతరం ఇతర జిల్లాల నుండి భవాని దీక్ష విరమణ బందోబస్త్ నిర్వహించడానికి వచ్చిన పోలీస్ అధికారులకు మరియు లోకల్ అధికారులకు నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు కనకదుర్గ అమ్మవారి శేష వస్త్రం, ఫోటో మరియు లడ్డు ప్రసాదం అందించి అభినందనలు తెలిపారు

ఈ కార్యక్రమంలో డి.సి.పి.లు గౌతమీ షాలి, తిరుమలేశ్వర రెడ్డి, ఉమామహేశ్వర రాజు, ఎ.బీ.టి.ఎస్.ఉదయరా, క ృష?మూర్తి నాయుడు , ఎస్.వి.డి.ప్రసాద్ , ట్రైనీ ఐ. పి. ఎస్. మనీషా, ఏ.డి.సి.పి. గుణ?ం రామ క ృష? , ఏ. వి. ఎల్ ప్రసన్న కుమార్ , టెంపుల్ ఈ ఓ కె. ఎస్. రామారావు , బందొబస్త్ కు వచ్చిన ఇతర ఏ.డి.సి.పి.లు, ఏ.సి.పి.లు, ఇన్స్పెక్టర్లు, ఎస్. ఐ.లు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రూప్-1 ఫలితాలకు హైకోర్ట్ గ్రీన్ సిగ్నల్

గ్రూప్-1 పరీక్షలపై కొంతమంది అభ్యర్థులు వేసిన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. రిజర్వేషన్లతో పాటు పలు అంశాలపై అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. రిజర్వేషన్ల అంశం తేలేవరకు గ్రూప్ 1 పరీక్ష ఫలితాలను ప్రకటించకుండా చూడాలని అభ్యర్థులు తమ పిటిషన్‌లో కోరారు. ఈ మేరకు ఫలితాలు నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని ఆ పిటిషన్‌లలో కోరారు. విచారించిన న్యాయస్థానం వారి పిటిషన్లను కొట్టివేసింది.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూత

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మ ృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. విశిష్ట నేతల్లో ఒకరైన మన్మోహన్ కన్నుమూయడం పట్ల దేశం దుఃఖిస్తోంది అంటూ మోదీ ట్వీట్ చేశారు. నిరాడంబరమైన కుటుంబం నుంచి వచ్చి ఎంతో ఎత్తుకు ఎదిగిన మన్మోహన్ సింగ్ గొప్ప ఆర్థికవేత్తగా పేరు తెచ్చుకున్నారని మోదీ కొనియాడారు.

ఆర్థిక మంత్రి సహా, వివిధ హోదాల్లో పనిచేశారని, అనేక ఏళ్లుగా మన దేశ ఆర్థిక రంగంపై ఆయన బలమైన ముద్ర వేశారని కీర్తించారు. పార్లమెంటు సభ్యుడిగా, ఏదైనా అంశంలో జోక్యం చేసుకున్నారంటే అందులో ఎంతో వివేకంతో కూడిన ఆలోచన ఉండేదని మోదీ వివరించారు. ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు మన ప్రధానిగా ఆయన విస్త ృతమైన క ృషి చేశారని కొనియాడారు.

మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో తాను గుజరాత్ సీఎంగా ఉన్నానని, ఆ సమయంలో తనతో క్రమం తప్పకుండా మాట్లాడేవారని మోదీ గుర్తుచేసుకున్నారు. పాలనకు సంబంధించి అనేక అంశాలపై తాము మాట్లాడుకునేవారమని, ఆయన మాటలో విజ్ఞానం, నడవడికలో వినయం కనిపించేవని తెలిపారు.

ఈ విషాద సమయలో ఆయన కుటుంబానికి, శ్రేయోభిలాషులకు, సన్నిహితులకు, అసంఖ్యాక అభిమానులకు సంతాపం తెలియజేసుకుంటున్నానని మోదీ తన ట్వీట్ లో పేర్కొన్నారు.

# జిల్లాలో 3 లక్షల 85 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాం





## జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం చీఫ్ బ్యూరో: డిసెంబరు 26 పల్లె వెలుగు** బియ్యం సేకరణ వేగవంత చేసి, నిరీ?త సమయంలో లక్ష్యాలు సాధించాలని

జిల్లాలో ఇప్పటివరకు 3 లక్షల 85 వేలు మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని సేకరించడం జరిగింది

లిజిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి

గురువారం జిల్లా కలెక్టరేటు జిల్లా జాయింటు కలెక్టరు ఛాంబరులో బియ్యం సేకరణ, ధాన్యం కొనుగోలు, గోడౌన్లు ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో జిల్లా జాయింటు కలెక్టరు సమావేశం నిర్వహించారు. ఈ సంధరరేగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 3 లక్షల 85 వేలు మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని సేకరించడం పట్ల సంత ృప్తిని వ్యక్తం చేశారు. ఇదే సూార్తితో బియ్యం సేకరణ కూడా లక్ష్యాలు సాధించాలని సూచించారు. జిల్లాలో 2 లక్షల 59 వేల మెట్రిక్ టన్నులు సేకరించవలసి ఉండగా ఇప్పటివరకు 1 లక్ష 3 వేలు మెట్రిక్ టన్నులు బియ్యం సేకరణ జరిగిందని, మిగిలిన 1 లక్ష 56 వేలు మెట్రిక్ టన్నులు బియ్యాన్ని ఫిబ్రవరి నెల చివరినాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు జిల్లా జాయింటు కలెక్టరు ఆదేశించారు. భారత ఆహార సంస్థ (యఫ్ సి ఐ) 60 వేలు మెట్రిక్ టన్నులు బియ్యాన్ని నిల్వ గోడౌన్స్ సిద్ధం చేసి, ప్రణాళిక బద్ధంగా బియ్యం సేకరణలో తమ వంతు పాత్ర నిర్వహించాలని అన్నారు.మిగిలిన బియ్యాన్ని సివిల్ సప్లై కార్పొరేషన్ గోడౌన్స్ సిద్ధం చేసుకుని బియ్యం సేకరణలో ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసుకుని నిరీ?త గడువులోగా బియ్యం సేకరణ పూర్తి చేయాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు కలిసికట్టుగా పనిచేసి పశ్చిమ గోదావరి జిల్లాను మొదటి స్థానం నిలిచేలా సమిష్టిగా క ృషి చేద్దామని జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు.



ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజరు టి.శివరామ ప్రసాదు, ఎఫ్సీఐ డియం రవీంద్ర రెడ్డి, మేనేజరు రంజిత్ కుమార్, సహాయక మేనేజరు యం.డి. ఇబ్రహీమ్, యస్డబ్ల్యూ మేనేజరు భానుమూర్తి, సిడబ్ల్యూసి మేనేజరు వేణు, ఇతర గౌడౌన్స్ మేనేజర్లు, రైసు మిల్లర్స్ అధ్యక్షులు జిల్లా సామంత పూడి శ్రీరామరాజు, తదితరులు పాల్గొన్నారు

## భారత వ్యవసాయ పరిశోధన సంస్థ డైరెక్టర్ పదవిలో తొలిసారిగా తెలుగు వ్యక్తి

### ఐఏఆర్ఐ డైరెక్టర్ గా చెరుకుమలి శ్రీనివాసరావు నియామకం
### నేడు బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావు
### చెరుకుమల్లి శ్రీనివాసరావు స్వస్థలం ఉమ్మడి కృషా? జిల్లా అనిగండ్లపాడు గ్రామం

భారత వ్యవసాయ రంగ అభివ ృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కేంద్ర ప్రభుత్వం రంగ సంస్థ భారత వ్యవసాయ పరిశోధన సంస్థ డైరెక్టర్ గా తొలిసారి ఓ తెలుగు వ్యక్తి నియమితులయ్యారు. ఐఏఆర్ఐ డైరెక్టర్ గా డాక్టర్ చెరుకుమల్లి శ్రీనివాసరావు నేడు ఢిల్లీలో బాధ్యతలు చేపట్టారు.

చెరుకుమల్లి శ్రీనివాసరావు స్వస్థలం ఉమ్మడి క ృషా? జిల్లా అనిగండ్లపాడు గ్రామం. ఆయన 1965 అక్టోబరు 4న జన్మించారు. బాపట్ల అగ్రికల్చర్ కాలేజీలో బీఎస్సీ పూర్తి చేశారు. ఢిల్లీలో అగ్రికల్చరల్ ఎమ్మెస్సీ, పీహెచ్ డీ పూర్తి చేశారు.

ఉన్నత విద్యాభ్యాసం అనంతరం పలు పరిశోధన సంస్థల్లో వివిధ హోదాల్లో పనిచేశారు. ప్రస్తుతం ఆయన నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్ మెంట్ (నార్మ్) డైరెక్టర్ గా ఉన్నారు.




## ట్రూఅప్ చార్జీల కర్త, కర్మ, క్రియ అన్నీ జగనే: మంత్రి అచ్చెన్నాయుడు

ఏపీలో కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచుతూ, అధిక బిల్లులతో ప్రజల నెత్తిన భారం మోపుతోందని వైసీపీ నిరసనలు చేపడుతుండడం తెలిసిందే. దీనిపై మంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు.

రాష్ట్రంలో కరెంటు ట్రూఅప్ చార్జీల కర్త, కర్మ, క్రియ అన్నీ జగనే అని ఆరోపించారు. విద్యుత్ చార్జీల పెరుగుదలకే జగనే కారణమని స్పష్టం చేశారు. జగన్ గత ఐదేళ్ల పాలనలో విద్యుత్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు.



# గిరిజన ఉప ప్రణాళిక నిధులను వినియోగించండి



-గిరిజనుల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల బ్యూరో. డిసెంబర్ 26 . పల్లె వెలుగు ):జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లోని గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కానారేన్స్ హాల్లో జిల్లా గిరిజన అభివ ృద్ధి ఉప ప్రణాళిక పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో 14 మండలాల్లోని 48 చెంచుగూడెంలలో నివాసం ఉంటున్న దాదాపు 53,000 మంది జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధతో మనసు పెట్టి క ృషి చేయాలన్నారు. గిరిజన ఉప ప్రణాళిక కింద కేటాయించిన నిధులు, సంబంధిత పనుల ప్రగతి నివేదికలను కలెక్టర్ పరిశీలిస్తూ సంబంధిత అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గిరిజన ఉప ప్రణాళిక క్రింద సూచించిన ప్రొఫార్మాలో పథకాల వారీగా లక్ష్యాలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఆత్మకూరు, నందికొట్కూరు, కొత్తపల్లి, ప్యాపిలి మండలాల్లో అత్యధికంగా గిరిజన తెగలకు సంబంధించిన జనాభా ఉన్నారన్నారు.పీఎం జన్మన్ కింద పక్కా ఇండ్లు, రోడ్ల అనుసంధానం, త్రాగునీటి సరఫరా, మొబైల్ మెడికల్ యూనిట్స్, సంక్షేమ వసతి గ ృహాలు, అంగన్వాడీ కేంద్రాలు, విద్యుత్ కనెక్షన్లు, మొబైల్ టవర్స్, ఆధార్ సీడింగ్, జన్ ధన్ అకౌంట్ తదితర 11 అత్యవసర సదుపాయ కల్పనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. చెంచుగూడాల్లో 2063 పక్కా గ ృహాలు శిథిలావస్థలో ఉన్నాయన్నారు. పీఎం జన్మన్ కింద మంజూరైన 527 గ ృహాలకు గాను 11 మాత్రమే ప్రగతిలో ఉన్నాయని మిగిలిన వాటిని నిర్మించేందుకు లబ్ధిదారులను మోటివేట్ చేయడంతో పాటు గ ృహాలు నిర్మించి ఇచ్చే సంస్థలను గుర్తించాలని కలెక్టర్ హౌసింగ్ పీడీ వెంకటసుబ్బయ్యను ఆదేశించారు. పాణ్యంలో 167, కొత్తపల్లిలో 171, శ్రీశైలంలో 122 ఇళ్లు అత్యధికంగా నిర్మించాల్సి ఉందని... అధికారుల బ ృందమంతా ఆయా ప్రాంతాలకు వెళ్లి గ ృహాల నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. భారత ప్రభుత్వం మంజూరు చేసిన పనుల్లో ప్రగతి చూపకపోతే నిధులు మంజూరు కావని కలెక్టర్ గుర్తు చేశారు.పెచ్చెరువు, జానాల గూడెం, చింతలకుంట తదితర గూడాలకు రోడ్డు కనెక్టివిటీకి చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ అధికారులను సూచించారు. ఆరు గిరిజన ప్రాంతాల్లో వైద్య ఉపకేంద్రాలు లేవని మొబైల్ యూనిట్ ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్వో ని ఆదేశించారు.




ఆత్మకూరు, వెలుగోడు ప్రాంతాలలో రెండు సంక్షేమ హాస్టల్ భవన నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలన్నారు. జానాల గూడెంలో నివసిస్తున్న 50 చెంచు కుటుంబాలకు విద్యుత్ సదుపాయం కల్పించాలని ఏపీఎస్పీడీసీఎల్ ఇంజనీర్ ను కలెక్టర్ ఆదేశించారు. ఇటీవల నిర్వహించిన సర్వేలో 517 మందికి ఆధార్, 354 మందికి రేషన్ కార్డులు, 500 మందికి ఉపాధి జాబ్ కార్డులు, 734 మందికి ఎన్టీఆర్ వైద్య సేవా కార్డులు, 813 మందికి కుల ధ్రువీకరణ పత్రాలు, 1917 మందికి బీమా ప్రీమియం, 517 మందికి పెన్షన్ తో పాటు పిఎం కిసాన్, సీసీఆర్సీ కార్డ్స్ లేవని సంబంధిత అధికారులు ప్రత్యేక ద ృష్టి పెట్టి మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే సమావేశానికి సూచించిన అంశాల్లో ప్రగతి కనప డాలన్నారు. జిల్లాలో చెంచుగూడాలలో వయసుకు తగ్గ బరువు, ఎత్తు లేని పిల్లలు 33 శాతం ఉన్నారని పిల్లల ఎదుగుదలకు అంగన్వాడి కేంద్రాలు క ృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో ఐటీడీఏ పిఓ శివ ప్రసాద్, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, లీడ్ డిస్టిక్ మేనేజర్ రవీంద్ర కుమార్, సిపిఓ వేణుగోపాల్ సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రక్త నిల్వ కేంద్ర ఏర్పాటుకు స్థలాలను గుర్తించండి



-పూల మొక్కల ద్వారా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోండి

-జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా

నంద్యాల బ్యూరో. డిసెంబర్ 26 . పల్లె వెలుగు ):నూతన సంవత్సరంలో జిల్లాలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్త నిల్వ కేంద్ర ఏర్పాటుకు స్థలాలను అన్వేషించాలని జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ జి.రాజకుమారి అన్నారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కానారేన్స్ హాల్లో రెడ్ క్రాస్ సొసైటీ ముద్రించిన గ్రీట్ విత్ గ్రీన్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో రక్త నిల్వ కేంద్ర ఏర్పాటుకు క ృషి చేయాలన్నారు. నూతన సంవత్సర వేడుకలను మొక్కల ద్వారా జరుపుకొని నంద్యాల జిల్లాలో పర్యావరణ పరిరక్షణ కోసం క ృషి చేద్దామన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గ ృహాల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు ఉపయోగపడేలా నోట్ బుక్స్, జామెంట్రీ బాక్స్ తదితర విద్యా సామాగ్రిని అందజేయాలని కలెక్టర్ సూచించారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీకి రెండు స్టాళ్ళు ఏర్పాటు చేస్తారని జనవరి వేడుకల రోజున మొక్కలను, విద్యాసామాగ్రిని రెడ్ క్రాస్ సొసైటీకి అందజేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను కలెక్టర్ సూచించారు.




ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటడంతో పాటు సంక్షేమ వసతి గ ృహాల్లో విద్యాసామాగ్రిని విద్యార్థులకు పంచాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి పర్ల, ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, జిల్లా కోశాధికారి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ పట్టణములో రామలక్ష్మి థియేటర్ దగ్గర సందడి చేసిన బుజ్జి బుజ్జి మరదలా ఫోక్ సాంగ్ టీమ్..




### ఈ నెల 27వ తేది ఆళ్ళగడ్డ యూట్యూబ్ చానెల్ లో బుజ్జి బుజ్జి మరదలా సాంగ్ విడుదల......

ఆళ్ళగడ్డ ప్రతినిధి. డిసెంబర్ 26 . పల్లె వెలుగు ):నంద్యాల జిల్లాలో ఆళ్ళగడ్డ వాసిగా నివసిస్తూ సొంత ట్యాలెంట్ నిరూపించుకున్న మహబూబ్ బాషా.తాను ఆళ్ళగడ్డ పట్టణములో మెకానిక్ గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.తాను ఎలాగైనా కష్టపడి ఉన్నత స్థానంలో ఉండాలని నిర?యించుకొని తనదైన శైలిలో చిన్నగా ఆళ్ళగడ్డ కురాళ్ళు అనే యూట్యూబ్ చానెల్ ప్రారంభించి అందులో అఖండ చిత్రంలోని ఇంటర్వెల్ సీన్ , అలాంటి మరెన్నో స్పూరీఫ్స్ కు దర్శకత్వం వహిస్తూ మెల్ల మెల్లగా ఫోక్ సాంగ్ రిలీజ్ చేశాడు.ఈ నెల 27వ తేది బుజ్జి బుజ్జి మరదలా అంటు మందరి ముందు వచ్చేస్తున్నాడు మహబూబ్ బాషా.ఆళ్ళగడ్డ పట్టణంలోని రామలక్ష్మి థియేటర్ యాజమాన్యం సహకారముతో థియేటర్ ఆవరణయములో బుజ్జి బుజ్జి మరదలా అనే పాట ఈవెంట్ పెట్టీ థియేటర్ లో ఆ సాంగ్ ఫ్రీ ప్లే చేయించాడు.ఆ పాట చూసిన ప్రజా ప్రేక్షకులు చాల బాగుంది అని ఈ పాట చిత్రంలో వాడచ్చని అంతలా ఉందని పబ్లిక్ టాక్ ఇచ్చారు.అదే విధంగా ఈ బుజ్జి బుజ్జి మరదలా అనే పాటకు హీరోగా మహబూబ్ బాషా, హీరోయిన్ గా డింపుల్ అమ్ము , డ్యాన్స్ మాస్టర్ గా ( కొరియోగ్రాఫర్ ) యం. పి చరణ్ , మ్యూజిక్ డైరెక్టర్ అంజి పామిడి , ఈ పాటకు చిత్రీకరణ డి. ఓ. పి గఫార్ బాబా , ఈ పాట ఎడిటింగ్ వర్క్ డాలీ స్టూడియోస్ వాళ్ళు చేశారు.మొత్తానికి మహబూబ్ బాషా అనుకున్న కష్టానికి ఫలితం దక్కిందని చెప్పుకొచ్చారు.అదే విధంగా ఆళ్ళగడ్డ మండల ప్రజలు , ప్రాంతాల వారీగా ప్రతి ఒక్కరూ ఈ నెల 27వ తేదీ ఉదయం 8.30 నిమిషాలకు ఆళ్లగడ్డ కుర్రాళ్ళు అనే యూట్యూబ్ చానెల్ లో ఈ పాటను చూసి ఆదరించి ప్రతీ ఒక్కరితో చానెల్ సబ్స్క్రయిబ్ చేయించి , చేసి , సపోర్ట్ చేయాలని కోరారు.రానున్న రోజుల్లో వెండితెర లో ఆళ్ళగడ్డ కుర్రాళ్ళు టీమ్ కనపరావాలనీ కోరారు.అదే విధంగా బుజ్జి బుజ్జి మరదలా కొరియోగ్రాఫర్ , పాట రైటర్ , స్క్రీన్ ప్లే లో చూపించిన యం.పి చరణ్ మాస్టర్ మాట్లాడుతూ మేము పడ్డ కష్టము అంత ఇంత కాదు అని మహబూబ్ భాష కు డ్యాన్స్ నేరిపించే క్రమంలో పలు సందరాల్లో తిట్టినా కూడా ఏమి అనుకోకుండా తాను ఏంటో నిరూపించేలా చేశాడు.హీరోయిన్ డింపుల్ అమ్ము మాట్లాడుతూ ఈ పాట తనకు ఎంతో నచ్చిందని చాల సింపుల్ స్టెప్స్ తో మీ అందరి ముందుకు వస్తున్నాము అని ప్రతి ఒక్కరూ ఆదరించేలా ఉంటుందని తెలియజేశారు.ఆళ్ళగడ్డ యూట్యూబర్ ( విలేజ్ విహారి ) అనే యూట్యూబ్ చానెల్ ప్రారంభించి కొన్ని లక్షల విప్స్ తో దూసుకుపోతున్న యువకుడు షాహిద్ మాట్లాడుతూ ఆళ్ళగడ్డ తాలూకా ప్రజలు ఈ పాట విని , చూసి ఆదరిస్తారని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ వినాయక ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గోపాల క ృష? , విలేజ్ విహారి షాహిద్ , కొరియోగ్రాఫర్ యం.పి చరణ్ , హీరో మహబూబ్ భాష , హీరోయిన్ డింపుల్ అమ్ము , ప్రేక్షకులు , తదితరులు పాల్గొన్నారు.






## హైందవ శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం



ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 26 పల్లె వెలుగు రాష్ట్ర రాజధాని విజయవాడలో జనవరి 5న విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హైందవ శంఖారావం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆళ్లగడ్డ వాసవి సేవాదళ్ అధ్యక్షుడు పలుకూరి సురేష్ బాబు, ప్రభాకర్ రావు, వెంకటసుబ్బయ్య, డాక్టర్ ఏవి రామసుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. ఆళ్లగడ్డలోని అవోపా కార్యాలయంలో గురువారం రాత్రి జరిగిన అవోపా సంఘ సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడుతూ దేవాలయాల పరిరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ ఉద్యమాన్ని జయప్రదం చేయాలన్నారు.

హిందూ ధర్మ పరిరక్షణ కోసం దేవాలయాలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ఈ ఉద్యమం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. గన్నవరం విమానాశ్రయం సమీపంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఆళ్లగడ్డ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున హిందూ సోదరులు తరలివచ్చి విజయవంతం చేయాలని వాసవి సేవాదల్ అధ్యక్షుడు పలుకూరు సురేష్ బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అవోపా సంఘ అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, కన్వీనర్ ప్రభాకర్ రావు, సేగు మధుసూదన్ రావు, జిల్లా సెక్రటరీ పోలీసు చాటకొండ పోలయ్య శెట్టి, భరత్ టంగుటూరి సత్యనారాయణ , వంకదార రాజేంద్రప్రసాద్, శ ృంగారపు వెంకటేష్, రేపాకుల విజయ్ తదితరులు పాల్గొన్నారు

## భూ సమస్యలు పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు



మహానంది డిసెంబర్ 26 పల్లె వెలుగు - భూ సమస్యలు పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మహానంది తహసీల్దార్ పి.రమాదేవి పేర్కొన్నారు.మహానంది మండలం నందిపల్లె గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు.ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.దరఖాస్తులను క్షుణ?ంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకట సుబ్బారావు,వీఆర్వో,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి సెల్ ఫోన్ అప్పగించిన ఏఎస్ఐ



ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 26 పల్లె వెలుగు దైవ దర్శనానికి వచ్చి ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తికి ఏఎస్ఐ ఫోన్ అందజేశారు. కడప జిల్లా రాయచోటికి చెందిన మణికంఠ రెడ్డి హైదరాబాదులో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్నారు. స్నేహితులతో కలిసి అహోబిలం నరసింహ స్వామి దర్శనానికి గురువారం వచ్చారు. పావ్లేటి స్వామి ఆలయ సమీపంలో సెల్ ఫోన్ ను పోగొట్టుకున్నాడు. సాయంత్రం సమయంలో తనిఖీలు చేస్తున్న అహోబిలం పోలీస్ అవుట్ పోస్ట్ ఏఎస్ఐ మహమ్మద్ రఫీక్ కు ఫోన్ దొరికింది. ఫోన్ లోని కాంటాక్ట్ నెంబర్లు ఆధారంగా మణికంఠ రెడ్డిని యేసయ్య రప్పించి ఫోన్ అందజేశారు. రూ.30 వేల విలువైన ఫోను అందజేసినందుకు ఏఎస్ఐని ఆళ్లగడ్డ రూరల్ ఎస్సై హరి ప్రసాద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో హోంగార్డ్ ప్రతాప్ పాల్గొన్నారు

## జిల్లాలో దళారులను నమ్మి మోసపోవద్దు-ఎస్పీ

శ్రీకాకుళం చీప్ బ్యూరో

డిసెంబర్ 26 పల్లె వెలుగు



శ్రీకాకుళం జిల్లా పోలీస్ కార్యాలయం లో గురువారం పోలీస్ రిక్రూట్మెంట్ గురించి అధికారులతో ఎస్పీ మహేశ్వర్ రెడ్డి సమావేశం అయ్యారు. పారదర్శకంగా ఎంపికలు జరుగుతాయని, దళారులను నమ్మవద్దని ఆయన సూచించారు.. శారీరిక దారుఢ్య పరీక్షలు నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం చేశారు. 7390 అభ్యర్థుల్లో 6215 మంది పురుషులు, 1175 మంది మహిళా పాల్గొంటారని పేర్కొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు సమ్మె కాలపు ఒప్పందాల అమలుకు జీవో జారీ చేయాలి..






## సీఐటీయూ
## ఇంజనీరింగ్ కార్మికుల జీతాలు పెంచాలి

**ఆత్మకూరుడిసెంబర్ 26 పల్లె వెలుగు**

ఆత్మకూరు కార్మికులకు సమ్మె కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఒప్పందల అమలుకు జీవో జారీ చేయాలని, ఇంజనీరింగ్ కార్మికుల జీతాలు పెంచాలని సీఐటీయు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ %డ% ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు పెద్ద నాగరాజు, తిమయ్య, గొడుగు రాజు, సువర?మ్మ లు అన్నారు. గురువారం పట్టణంలో మున్సిపల్ కార్యాలయం దగ్గర మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించి మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఎమ్ఏ రషీద్, కమిషనర్ రమేష్ బాబులకు వినతిపత్రం అందజెశారు. ఈ సందరరేగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ కానుక ప్రతి కార్మికునికి రూ.1000 ఇవ్వాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఎక్స్ గ్రేషియా దహన సంస్కరణల ఆర్థిక సహాయంపెంపుచేయాలన్నారు. మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంటచేయాలి, ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్డ్, సెమిస్కిల్డ్ వేతనాలు, హెల్త్, రిస్క్ అలవెన్స్ ఇవ్వాలన్నారు. మున్సిపాలిటీలో 2016 నుంచి పెండింగ్ లో ఉన్న పీఎఫ్ కార్మికుల అకౌంట్లో జమ చేయాలన్నారు. మరణించిన కార్మికుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. అనంతరం ఆత్మకూరు మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఎమ్ఏ రషీద్, కమిషనర్ రమేష్ బాబులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు పిఎఫ్ చెల్లిస్తామని,దుస్తులు,సబ్బులు సంక్రాంతి పండుగలోపు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు ఉపాధ్యాక్షులు రణధీర్, ఇస్మాయిల్, మున్సిపల్ కార్మికులు రాజేంద్ర, యోహాను, స్వామినాథం, నాగన్న, సురేష్, చిన్న లింగస్వామి, సుగుణమ్మ, మరియమ్మ, జీవరత్నమ్మ, దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పండుగ సందర్భంగా 38 వార్డ్ ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు ఏర్పాటు చేసిన విందుకు హాజరైన, ఎన్ ఎండి ఫిరోజ్......



**నంద్యాల బ్యూరో :-డిసెంబర్ 26 పల్లె వెలుగు** నంద్యాల పట్టణంలోని వైయస్సార్ నగర్ లో 38 వార్డు ఇంచార్జ్ టిడిపి నాయకులు తాటికొండ బుగ్గ రాముడు ఆహ్వాన మేరకు వారి స్వగృహం నందు క్రిస్మస్ పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన విందుకు హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఫిరోజ్ , టిడిపి నాయకులు.....

# భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవాలు.





**పేద ప్రజల అభ్యున్నతే కమ్యూనిస్టుల లక్ష్యం.**
**భారత గడ్డపై ఎర్రజెండాకు వంద సంవత్సరాల సమరశీల ఉద్యమ చరిత్ర.**
**లక్షలాది కార్యకర్తల త్యాగాలతో ఎరుపెక్కిన ఎర్రజెండా.**
**భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ శత వార్షికోత్సవాలు**

**బేతంచెర్ల డిసెంబర్ 26 పల్లె వెలుగు** బేతంచెర్ల పట్టణంలోని సీపీఐ కార్యాలయం ఆవరణలో, సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో, సిపిఐ శతవార్షికోత్సవాలను నిర్వహించారు.సిపిఐ మండల సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్, డి.దస్తగిరి సిపిఐ అరుణ పతకాన్ని ఆవిష్కరించారు.అనంతరం సిపిఐ మండల కార్యదర్శి భార్గవ్ మాట్లాడుతూ,భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 1925 డిసెంబర్ 26వ కాన్పూర్ లో ఆవిరభేంచి 2024 డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని శత జయంతి ఉత్సవాలు నిర్వహించు కుంటున్నదని అన్నారు నాటి నుండి నేటి వరకూ దేశ సమైక్యత, సమగ్రత కోసం సమరశీల పోరాటం చేస్తూనే ఉన్నదన్నారు.దేశ స్వాతంత్ర్యం కోసం మీరట్, పెషావర్ కుట్రకేసులు, నిరరేదాలను, నిషేధాలను, ఆరెస్టులు, జైళ్లు, తుపాకీ తూటాలను, ఉరి కంభాలను లెక్కచేయకుండా,జనంలో పోరాటం, జైలులో పోరాటం చేసి, రవి అస్తమించని, బ్రిటీష్ సామ్రాజ్యవాద పాలకుల నుండి దేశాన్ని విముక్తి చేయడంలో అగ్రభాగాన నిలిచిందన్నారు.భూమికోసం, భుక్తికోసం, విముక్తి కోసం తెలంగాణా సాయుధపోరాటం, అనేక ఉద్యమాలను చేపట్టి, పేదలకు భూపంపిణీ చేయడంలో, ఎందరో వీరుల ప్రాణత్యాగాలు అజరామ మైనవన్నారు . బ్యాంకులు జాతీయకరణ, రాజభరణాల రద్దు, భూ సంస్కరణల చట్టం సాధించిందని అన్నారు.కార్మికులు పనిగంటలు, కనీసవేతన చట్టం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కుచట్టం, విద్యాహక్కు చట్టం, ఆహార భద్రతా చట్టంలను సాధించుటలో కీలకపాత్ర పోషించిందన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ, విద్యారంగ సమస్యలపై, నిరుద్యోగ సమస్యపై, దళిత, గిరిజన, మహిళలు, మైనారిటీల సమస్యలపై, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకోసం, వ్యవసాయరంగ పరిరక్షణకోసం, ఆర్థిక, రాజకీయ సామాజికి న్యాయం కోసం,సమగ్రాభివ ృద్ధి సాధన కోసం, పోరుసాగిస్తున్నదని, ప్రస్తుతంలో ఉన్న పాలక ప్రభుత్వాలు పార్టీలు అన్నియూ ప్రజలను దగా చేస్తూ, ప్రజల సొమ్మును దోచుకుంటూ, సామాన్య, పేద మధ్యతరగతి ప్రజల జీవన విధానాన్ని మరింత దిగజార్చాయని ఆవేదన వ్యక్తం చేశారు.లక్షలాది మంది వీరుల ప్రాణ తర్పణాలతో,ఏర్పాటైన ఎర్రజెండాను చేత పట్టుకొని ప్రజా సమస్యలపై సైద్ధాంతిక భావజాల సమరశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి నాగరాజు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్నా ఉదయ్, సిపిఐ నాయకులు శ్రీరాములు,నాగేశ్వరరావు, సోమన్న, కోదండ రాముడు, మధురామయ్య,లక్ష్మయ్య,రాందాస్ మరియు ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ మండల నాయకులు ఎల్లక ృష?, ప్రదీప్, శ్రీకర్,మహేష్ సాయి హరి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సమ్మె కాలపు ఒప్పందాలన అమలు చేయాలి : సిఐటియు.



**బేతంచెర్ల డిసెంబర్ 26 పల్లె వెలుగు** పారిశుధ్య కార్మికుల సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో గురువారం నగర పంచాయతీ కార్యాలయం నందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య,సిఐటియు పట్టణ నాయకులు వై.బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించు కొనుటకు, గత ఏడాది డిసెంబర్ నుండి 17 రోజులు సమ్మె చేసిన సందరరేగా,రాష్ట్ర ప్రభుత్వం వ్రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు.మున్సిపల్ కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికులు చాలి చాలని జీతాలతో కుటుంబాలను పోషించు కుంటున్నారని,వారికి కనీస వేతనం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.పెండింగ్ లో ఉన్న జీతాలనువెంటనే విడుదల చేయాలని, మరణించిన కార్మికుల కుటుంబములో ఒకరికి ఉద్యోగం కల్పించాలని వారుకోరారు.ప్రభుత్వ అధికారులు కార్మికుల సమస్యలను ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని వారు కోరారు. అనంతరం సీఐటీయు నాయకులు, పారిశుధ్య కార్మికులతో కలిసినగర పంచాయితి జూనియర్ అసిస్టెంట్ సుజాత కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికులు, సిఐటియు నాయకులు%జ%తదితరులు పాల్గొన్నారు.




# పొలం పిలుస్తోంది కార్యక్రమం,

**ఆత్మకూరు డిసెంబర్ 26 పల్లె వెలుగు** మండల పరిధిలోని క ృష్ణా?పురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది .

ఈ సందరరేగా మండల వ్యవసాయ అధికారి విష?వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రబీ లో పంటలు వేసిన రైతులందరూ తప్పనిసరిగా సరిగా పంట నమోదు మరియు పంటల బీమాను చేయించుకోవాలని తెలిపారు. గ్రామంలో మినుము పొలాలను గురువారం నాడుసందర్శించి సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించడం జరిగింది. మొక్కజొన్న విత్తనాలను విత్తే ముందు కిలో విత్తనానికి రెండు గ్రాముల మాంకోజెబ్ తో విత్తన శుద్ధి చేసుకోవడం వలన కాండం తొలిచే పురుగు ను అదుపులో ఉంచవచ్చును. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమ శాఖ అధికారిని అరుణ, రైతు సేవ కేంద్రం సిబ్బంది నరసింహ మరియు రైతులు పాల్గొనడం జరిగినది,




## అహోబిలం పుణ్యక్షేత్రంలో
## ఘనంగా స్వాతి నక్షత్ర వేడుక వేడుకలు

**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 26 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో గురువారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందరరేగా సుదర్శన హోమం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. దేవస్థాన ప్రధానార్చకులు కిడాంబి వేణుగోపాల్ స్వామి ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి , అమ్మవారికి విశేష పూజలు అభిషేకం నిర్వహించారు. సుదర్శన హోమం కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. స్వాతి సందరరేగా దిగువ ఎగువ అహోబిలం క్షేత్రాలలో భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.



## గొరుమానుకొండ తాండాలో 10 లక్షల సీసీ రోడ్లు.
### గ్రామాల అభివృద్ధే టిడిపి ప్రభుత్వ లక్ష్యం డోన్ ఎంఎల్ఏ కోట్ల.

**బేతంచెర్ల డిసెంబర్ 26 పల్లె వెలుగు** డోన్ నియోజకవర్గం ఎంఎల్ఏ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి చొరవతో బేతంచెర్ల మండలంలోని గొరుమానుకొండ తాండ లో 10 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డును వేస్తున్నారు. ఈ సందర్భంగా టిడిపి ఎస్టి సెల్ రాష్ట్ర కార్యదర్శి రవీంద్ర నాయక్ నూతన సీసీ రోడ్డును దగ్గరుండి పరిశీలించి,ఎన్నికల ప్రచారంలో,తాండాకు వచ్చిన టిడిపినాయకులకు,గొరుమానుకొండ తాండ వాసులు, మా తాండాకు మంచి రోడ్డ సౌకర్యం కల్పించాలని తాండ నివాసితులు కోరారు. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే రోడ్డు వేయిస్తామని,ఇచ్చిన మాట ప్రమారం,ఈరోజు 10 లక్షల రూపాయల వ్యయంతో, నాణ్యమైన రోడ్ పనులు ప్రారంభయ్యాయని తెలిపారు. ప్రజల కిచ్చిన హామీలను మన టిడిపి ప్రభుత్వం మరచి పోదన్నారు. తప్పక నెరవేరుస్తుందన్నారు. మన కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని అన్నారు.



# ఏలూరులో స్వర్గీయ బడేటి బుజ్జి కాంస్య విగ్రవిష్కరణ





## ప్రజల మనస్సులో సుస్థిర స్థానం పొందిన ప్రజా నాయకుడు బడేటి బుజ్జి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి, నిమ్మల రామానాయుడు

ఏలూరు చీఫ్ బ్యూరో,డిసెంబర్,26 పల్లె వెలుగు

బడేటి బుజ్జి ఏలూరు నియోజకవర్గానికి అహర్నిశలు క ృషి చేసి ప్రజల మనసులో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని రాష్ట్ర గ ృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు.

స్థానిక నరసింహరావుపేటలోని జిల్లా పరిషత్ సెంటర్ వద్ద ఫ్లాష్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏలూరు మాజీ శాసనసభ్యులు దివంగత బడేటి బుజ్జి కాంస్య విగ్రహాన్ని గురువారం రాష్ట్ర గ ృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధితో కలిసి

రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు ఆవిష్కరించారు. ఈ సందరరేగా రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం స్వర్గీయ వంగవీటి మోహన రంగారావు 36వ వర్ధంతి సందరరేగా వంగవీటి రంగ కాశీ విగ్రహానికి పూలమాల వేసినివాళు లర్పించారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాక ృష?య్య (చంటి), ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజు, సొంగా రోషన్ కుమార్,నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు తదితరులు పాల్గొని స్వర్గీయ బడేటి బుజ్జి ఐదో వర్ధంతి సందరరేగా బడేటి బుజ్జి కాంస్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ సందరరేగా రాష్ట్ర గ ృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ బడేటి బుజ్జి నిరంతరం నియోజకవర్గం అభివ ృద్ధి కోసం పాటుపడ్డారన్నారు. ఏ పని చేపట్టినా పట్టువదలకుండా పూర్తి అయ్యేంతవరకు క ృషిచేసే

వారన్నారు. బడేటి బుజ్జి మనలో లేకపోయినా మన మనస్సులో ఎప్పటికీ నిలిచి ఉంటారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.

రాష్ట్ర ఇరిగేషన్ శాఖా మంత్రి డా. నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ సమాజమే దేవాలయం , ప్రజలే దేవుళ్ళు అన్న ఎన్ .టి. రామారావు ఆశయాలకు అనుగుణంగా ఏలూరు నియోజకవర్గ అభివ ృద్ధికి బడేటి బుజ్జి క ృషి చేశారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వములో అనేక పదవులు చేపట్టి బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి క ృషిచేసి ఏలూరు ప్రాంత ప్రజలలో మనస్సులో బడేటి బుజ్జి సుస్థిర స్థానం పొందారన్నారు. ఏదైనా ముక్కుసూటిగా,నిరరేయంగా మాట్లాడే వ్యక్తి బడేటి బుజ్జి అని, 2014-19 సమయంలో బడేటి బుజ్జి తో సహచర ఎమ్మెల్యే గా పనిచేశానన్నారు. నియోజకవర్గ సమస్యలను నేరుగా సీఎం చంద్రబాబునాయుడు ద ృష్టికి తీసుకువెళ్లి సాధించుకునే

వారన్నారు. బడేటి బుజ్జి బౌతికంగా మన మధ్య లేకపోయినా మన మనసులలో ఎప్పటికీ నిలిచే ఉంటారని, వారి ఆశయాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం క ృషి చేస్తుందన్నారు.

దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ బడేటి బుజ్జి వివాదాలకు ఆస్కారం లేకుండా నియోజకవర్గ అభివ ృద్ధికి క ృషి చేసారని, ఆయన ఆశయాలను, ఆలోచనా విధానాలను ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.

ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాక్రిష్నయ్య (చంటి) మాట్లాడుతూ బడేటి బుజ్జి పేదప్రజల సంక్షేమానికి క ృషిచేశారని, ఏలూరు నియోజకవర్గంలో పలు సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ద ృష్టికి నేరుగా తీసుకువెళ్లి శాశ్వత పరిష్కారానికి క ృషిచేశారన్నారు. ఇంక్ బడేటి బుజ్జి మన మధ్య లేకపోయినా ప్రజల మనస్సులలో శాశ్వతంగా నిలిచి ఉంటారన్నారు.

కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు , వలవల బాబ్జి,మాజీ శాసనసభ్యులు ఘంటా మురళి రామక ృష?, ఆప్షన్ మేం ఎస్ ఎన్ ఆర్ పెదబాబు , ఎమ్ ఆర్ డి బలరాం, దాసరి ఆంజనేయులు, పలువురు కార్పొరేటర్లు, బడేటి బుజ్జి కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, బడేటి బుజ్జి అభిమానులు, ఫ్లాష్ సంస్థ కార్యకర్తలు,ప్రభ ృతులు పాల్గొన్నారు.




# అభివృద్ధిలో దూసుకుపోతున్న చింతలపూడి నియోజకవర్గం



**జిల్లాలో పల్లె పండగ కార్యక్రమం ద్వారా 983 సిసి రోడ్లు నిర్మాణం**

**సంక్రాంతి కల్లా రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలి**

**పురోగతిలో ఉన్న పనులు డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తి కావాలి**

**సంక్షేమముతో పాటు రాష్ట్ర అభివృద్ధి**

**చింతలపూడి నియోజకవర్గంలో రెండు కోట్ల 50 లక్షలతో నిర్మించిన సిమెంటు రోడ్లు ప్రారంభం**

**జిల్లా కలెక్టర్ కె . వెట్రి సెల్వి , శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ వెల్లడి:**

ఏలూరు/కామవరపుకోట/ చీఫ్ బ్యూరో డిసెంబర్ 26: పల్లె వెలుగు

ఏలూరు జిల్లాలో పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో మొదట విడతగా 983 సిసి రోడ్లు నిర్మాణానికి 92.02 కోట్లు మంజూరైనట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. గురువారం చింతలపూడి నియోజవర్గంలో రెండు కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్థానిక శాసనసభ్యులు సొంగా రేషన్ కుమార్ ప్రారంభించారు.

ఈ సందరరేగా కామవరపు కోటలో రూ.70 లక్షలతో,ఆసన్న గూడెంలో రూ.60 లక్షలు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్లనుకలెక్టర్,శాసనసభ్యులుప్రారంభించారు.ఈ రెండు గ్రామాల్లో ఏర్పాటుచేసిన సభలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 983 సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.92.02 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసినట్లు చెప్పారు వీటిలో చింతలపూడి నియోజకవర్గానికి 187 రోడ్లు పనులకు గాను రూ .19.03 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.

పురోగతిలో ఉన్న పనులు డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తి పూర్తిచేసేలా చర్యలు తీసుకున్నామన్నారు.

నేడు( గురువారం) చింతలపూడి నియోజకవర్గంలో రెండు కోట్ల 50 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. రెండో విడతలో డ్రైనేజీలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం గ్రామాల్లో రహదారులు సమస్య లేకుండా పల్లె పండుగ కార్యక్రమం ద్వారా రోడ్డు నిర్మాణం కార్యక్రమం చేపట్టిందని సంక్రాంతికి జిల్లాలో మంజూరు చేసిన సిసి రోడ్లను పూర్తి చేయడం జరుగుతుందని వెల్లడించారు.

సంక్రాంతి కల్లా రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా నిర?యించమన్నారు.

చింతలపూడినియోజకవర్గంలో పల్లె పండుగ ద్వారా మంజూరు చేసిన సిసి రోడ్లు పనులను త్వరితగతిని పూర్తి చేయించిన శాసనసభ్యులకు, అలాగే గ్రామ ప్రజా ప్రతినిధులను కలెక్టర్ అభినందించారు. అనంతరం ప్రారంభించిన సిసి రోడ్ల నాణ్యతను కాలనీవాసులు అడిగి తెలుసుకున్నారు.

చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ మాట్లాడుతూ సంక్షేమం తో పాటు అభివ ృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం క ృషి చేస్తుందనితెలిపారు. గత ప్రభుత్వం లో రాష్ట్ర అభివ ృద్ధి కుంటూ పడిందని తెలిపార. చింతలపూడి నియోజకవర్గ వెనుకబడిన ప్రాంతమైనందున జిల్లా కలెక్టర్ చొరవ చూపి రహదారి నిర్మాణానికి ఎక్కువ పనులు మంజూరు చేయించినందుకు కలెక్టర్ వారికి ప్రజల తరపున అభినందనలు తెలియజేస్తున్నానని తెలిపారు.

నియోజవర్గంలో మొదటి విడతగా మంజూరైన సిసి రోడ్ నిర్మాణాన్ని సంక్రాంతి నాటికల్లా పూర్తి చేయడానికి క ృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజవర్గంలో మూడు వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని, ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణానికి రూ.50 కోట్లు మంజూరు చేశారని వాటికి టెండర్లు పిలవడం జరుగుతుందని తెలిపారు. పంచాయతీరాజ్ రోడ్డు నిర్మాణానికి రూ.22 కోట్లు మంజూరు చేశారని అలాగే పార్లమెంటు సభ్యులు నిధుల నుండి ఒక కోటి రూపాయలు శాంక్షన్ ద్వారా రోడ్ల నిర్మాణం చేపట్టిగలిగామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి ఉచిత దీపం పథకం కింద మూడు సిలిండర్లను అందజేస్తుందని పేర్కొన్నారు. మూడు వేలు పింఛను వెయ్యి రూపాయలకు పెంచి నాలుగు వేలు సొమ్మును ఒకటో తారీఖునే అందజేయడం జరుగుతుందని వెల్లడించారు. హౌసింగ్ కి సంబంధించి ప్రభుత్వం బిఎల్సి స్కీం కింద ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుందని తెలిపారు. ముఖ్యమంత్రి 2047 స్వర? ఆంధ్ర ప్రదేశ్ తీర్చిదిద్దానికి అవసరమైన ప్రణాళికను రూపొందిస్తున్నారని చెప్పారు. ఈ కూటమి ప్రభుత్వం ప్రజలకు అవసరమైన సంక్షేమ ఫలాలతో పాటు రాష్ట్ర అభివ ృద్ధికి ఎంతగానో క ృషి చేస్తున్నట్లు శాసనసభ్యులు తెలిపారు. అనంతరం శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ పొలసిగూడెంలో రూ.70 లక్షలు, ఎర్రగుంటపల్లిలో రూ.30 లక్షలు, సీతానగరం రూ.20 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో చింతలపూడి మాజీ శాసనసభ్యులు ఘంటా మురళి రామక ృష?, నూజివీడు సబ్ కలెక్టర్ బి. స్మరణ్ రాజ్, జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఎం. వి. రమణ, పంచాయతీరాజ్ ఎస్సీ రమణమూర్తి, డ్వామా పిడి సుబ్బారావు, ఆర్డబ్ల్యూఎస్ ఏస్ఈ త్రినాధ బాబు, తాహసిల్దార్ జోసఫ్, ఎంపీడీవోలు సర్పంచులు, ప్రజా ప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# రెవెన్యూ సదస్సులను ప్రజలు రైతులు సద్వినియోగం చేసుకోండి



## తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి

ఆళ్లగడ్డ, ప్రతినిధి డిసెంబర్ 26 పల్లె వెలుగు

ఆళ్లగడ్డ మండలంలోని ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు విశేష స్పందన లభిస్తున్నదని ఆళ్లగడ్డ మండల తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి తెలిపారు.

గురువారం ఆళ్లగడ్డ మండలంలోని కోట కందుకూరు గ్రామంలోని గ్రామ సచివాలయంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఈ రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. ప్రజలు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యంగా రైతులు తమ పొలాలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సులలో అర్జీలు సమర్పిస్తే వారికి 45 రోజుల లోపల న్యాయం జరుగుతుందని తెలిపారు. ఆన్లైన్, భూమి సంబంధిత సమస్యలు ఉన్నవారు , మ్యుటేషన్ , క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్లతోపాటు అన్ని సేవలను ప్రజలు ఉచితంగా పొందవచ్చు అన్నారు. రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ పనులు కావడం లేదని ఇబ్బందులు పడుతున్న రైతులు రెవెన్యూ సదస్సుల ద్వారా అధికారులను సంప్రదించాలని తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి వివరించారు. పాసుబుక్కులలో పేరు తప్పు ఉన్నా మ్యుటేషన్ తదితర అన్ని సమస్యలను గ్రామసభ ద్వారా పరిష్కరించనున్నట్లు ఆమె తెలిపారు. రెవెన్యూ సంబంధిత సమస్యలే కాకుండా గ్రామంలో ఇతర సమస్యలు ఉన్న తమ ద ృష్టికి తీసుకొని రావాలన్నారు. ఆయా సమస్యలను సంబంధిత శాఖలకు ఫార్వర్డ్ చేయడం జరుగుతుందని తహసిల్దార్ వివరించారు. ప్రభుత్వ సూచనల మేరకు అధికారులే గ్రామ ప్రజల వద్దకు రావడం జరిగిందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి వివరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ శాఖ అధికారులు, వీఆర్వో... సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇ-పాన్ కార్డ్ పేరుతో మెయిల్.. క్లిక్ చేశారో ఖాతా ఖాళీనే

నంద్యాల రూరల్, డిసెంబర్ 26. పల్లె వెలుగు

సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. ఊసరవెల్లిలా రంగులు మార్చుకుంటూ అమాయక ప్రజలను మోసగిస్తున్నారు. తాజాగా ఇ-పాన్కార్డు డౌన్లోడ్ పేరిట కొత్త ఎరను సిద్ధం చేశారు. పాన్ కార్డును సులువుగా డౌన్లోడ్ చేసుకోండంటూ ఇ-మెయిల్స్ పంపిస్తున్నారు. ఒకవేళ పొరపాటున ఆ లింకులు క్లిక్ చేస్తే మీ ఖాతా ఖాయం కావడం ఖాళీ అంటోంది ప్రెస్ ఇనార్మేషన్ బ్యూరో ఫ్యాక్ట్ చెక్ విభాగం.

పాన్ 2.0 గురించి విస్తృతంగా చర్చ జరుగుతున్న వేళ సైబర్ నేరగాళ్లు ఈ కొత్త మోసానికి తెరతీయడం గమనార్హం. ఆన్లైన్లో సులువుగా పాన్ కార్డును డౌన్లోడ్ చేసుకోండి.. అంటూ ఆదాయపు పన్ను శాఖ పేరిట ఈ ఇ-మెయిల్స్ పంపిస్తున్నారు. అదెలా చేసుకోవాలో స్టెప్-బై-స్టెప్ వివరిస్తామని అందులో ఉంటోంది. అలాంటి ఇ-మెయిల్స్ మీకూ వచ్చి ఉంటే లింక్స్ క్లిక్ చేయొద్దని పీఐబీ తెలిపింది. ఇన్కమ్ ట్యాక్స్ డిపార్ట్మెంట్ పేరుతో మీ దగ్గర నుంచి యూజర్ నేమ్స్, పాస్వర్డ్లు తస్కరించే అవకాశం ఉందని తెలిపింది. పిన్, పాస్వర్డ్లు కోరుతూ ఇన్కమ్ ట్యాక్స్ డిపార్ట్మెంట్ ఎప్పుడూ వ్యక్తిగత ఇ-మెయిల్స్ పంపించబోదని గుర్తు చేసింది.

ఇలాంటి ఇ-మెయిల్స్ వస్తే ఎలా వ్యవహరించాలో ఐటీ శాఖ కొన్ని సూచనలు చేసింది. ఫిషింగ్ ఇ-మెయిల్స్ వస్తే వాటికి సమాధానం ఇవ్వొద్దని సూచించింది. వారు పంపించే అటాచ్మెంట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ తెరవొద్దని పేర్కొంది. లింక్స్పై క్లిక్ చేయొద్దని, ఒకవేళ పొరపాటున చేసినా మీ వ్యక్తిగత సమాచారం ఎట్టి పరిస్థితుల్లోనూ ఎంటర్ చేయొద్దని తెలిపింది. ఈ మెయిల్స్, కాల్స్, ఎస్ఎంఎస్ ఇలా ఏ విషయానికి స్పందించొద్దని, ఆర్థిక, వ్యక్తిగత విషయాలు సంబంధించిన సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని హెచ్చరించింది. ఆర్థిక విషయాలు, వ్యక్తిగత వివరాలు నమోదు చేయాల్సిన సందరాల్లో అధికారిక వెబ్సైట్లనే ఆశ్రయించాలని సూచించింది.



# మినుమును ఆశించే పల్లాకు తెగులు- సమగ్ర యాజమాన్య పద్ధతులు...

**వెలుగోడు డిసెంబర్ 26 పల్లె వెలుగు** వెలుగోడు జమ్మి నగర్ తాండ పొలం పిలుస్తోంది కార్యక్రమం ఏవో పవన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ వెలుగోడు మండలంలో 1285 ఎకరాలు మినుము పంట సాగు చేయగా మినుము పంటకు పల్లాకు తెగులు సోకిందని తెలిపారు. ఈ పల్లాకు తెగులు జెమిని వైరస్ వలన వచ్చే తెగులు. ఈ తెగులు సోకిన మొక్కల ఆకులు, కాయల మీద పసుపు పచ్చమచ్చలు ఏర్పడతాయి. తొలిదశలో ఈ వైరస్ తెగులు ఆశించినట్లయితే పైరు గిడసబారిపోయి, పూత పూయక, ఎండిపోతుంది. పైరులో 40-45 రోజుల తరువాత ఆశించినట్లయితే కాయలు పసుపుబారి వంకరలు తిరిగిపోతాయి. ఈ వైరస్ తెల్లదోమ ద్వారా మాత్రమే వ్యాప్తి చెందుతుందని, పల్లాకు తెగులును తట్టుకునే రకాలను సాగుచేసుకోవాలి.

ఎల్ బి జి 752,787, జి.బి.జి 1 మరియు టి.బి.జి 104 మినుము రకాలు మరియు ఎల్.జి.జి. 574 పెసర రకం కూడా పల్లాకు తెగులును తట్టుకుంటాయి. విత్తనశుద్ధి ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్.. 5 మి.లీ. లేదా థయోమిథాక్సామ్ 70 డబ్ల్యు, ఎస్ 5 గ్రా. మరియు కార్బండిజమ్ లేదా మాంకోజెబ్ 2.5 గ్రా. కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేసినట్లయితే పైరును తొలి దశలో వైరస్ తెగులును వ్యాపింపచేయు రసం పీల్చే పురుగులు మరియు వేరుకుళ్ళు తెగులు బారినుండి కాపాడవచ్చు. పైరు చుట్టూ నాలుగు వరుసలు మొక్కజొన్న గానీ లేక జొన్న విత్తుకున్నట్లయితే వైరస్ తెగుళ్ళను వ్యాపింపచేయు తెల్లదోమ, తామర పురుగులు, మరియు పేనుబంక వంటి రసం పీల్చే పురుగులను ప్రక్క పొలాల నుండి వ్యాపించకుండా నివారించవచ్చు. పొలంలో తెగులు సోకిన మొక్కలను గమనించిన వెంటనే పీకి నాశనం చేయాలి. పొలంలో అక్కడక్కడా జిగురు పూసిన పసుపు రంగు రేకులు / అట్టలు / పళ్లాలను ఉంచినట్లయితే తెల్లదోమ ఉనికిని మరియు ఉద ృతిని అంచనా వేసుకోవచ్చు. కాని పల్లాకు తెగులు వ్యాప్తికి ఒకటి లేక రెండు తెల్లదోమలు ఉన్నా సరిపోతుంది. తెల్లదోమ కనిపించిన వెంటనే పురుగు మందులు పిచికారీ చేసినట్లయితే పల్లాకు తెగులు బారి నుండి పంటను రక్షించుకొనవచ్చు. విత్తిన 15 లేక 20 రోజులకు ఒకసారి వేపనూనె 5 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి లేక 5 శాతం వేప గింజల కషాయం కానీ పిచికారీ చేసినట్లయితే పంటను తెల్లదోమ ఆశించకుండా కాపాడుకోవచ్చు. అంతేకాక అప్పటికే పంటలో ఉన్న తెల్లదోమ గుడ్లను మరియు పిల్ల పురుగులను కూడా నాశనం చేసినట్లు అవుతుంది.




తెల్లదోమ నివారణకు అంతరవాహిక కీటకనాశినులైన ఎసిఫేట్ 1.0 గ్రా. లేక ప్రొఫెనోఫాస్ 1.5 మి.లీ లేక ఎసిటామిప్రిడ్ 0.2 గ్రా. లేక థయోమిథాక్సామ్ 0.2 గ్రా. ఏదేని ఒకదానికి ఒక లీటరు నీటికి కలిపి తెల్లదోమ ఉధ ృతిని బట్టి మందును మార్చి మార్చి 10-15 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలని ఏవో పవన్ కుమార్ తెలిపారు.

అనంతరం రబిలో సాగుచేసిన మినుము పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏవోతో పాటు ఏఈఓ అంజిత్ కుమార్ రెడ్డి వ్యవసాయ విస్తరణ సిబ్బంది నాగమణి రామలక్ష్మి పలువురు రైతులు పాల్గొన్నారు.

**ఎన్.పిఎస్.ఎస్ యాప్ ద్వారా చీడపీడల నివారణకు సూచనలు.....** వెలుగోడు గ్రామం నందు ఎన్.పిఎస్ఎస్- నేషనల్ పెస్ట్ సర్వలెన్స్ సిస్టం యాప్ ద్వారా క్షేత్రస్థాయిలో పంటకు ఆశించిన చీడ పురుగుల వివరాలు ఏఓ పవన్ కుమార్ ఆధ్వర్యంలో నమోదు చేశారు. వారు మాట్లాడుతూ ఎన్ పి ఎస్ ఎస్ యాప్ ద్వారా వ్యవసాయ శాఖ వారు పైరులు ఆశించిన పురుగులు మరియు తెగుళ్లను యాప్ ద్వారా నమోదు చేస్తే ఆ గ్రామ ప్రజలకు పంటలను ఆశించిన పురుగు మరియు తెగుళ్లపైన యాజమాన్య పద్ధతులను రైతులకు అందుతాయని తెలిపారు. రైతు సేవా సిబ్బంది ఎన్ పి ఎస్ ఎస్ యాప్ ద్వారా పంటలకు ఆశించిన చీడపురుగుల వివరాలు నమోదు చేయాలని ఏవో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏవో పవన్ కుమార్ అంజిత్ కుమార్ రెడ్డి రైతు సేవ కేంద్రం సిబ్బంది నాగమణి పలువురు రైతులు పాల్గొన్నారు.

## మద్దూరు గ్రామంలో పొట్టేళ్ల పందెమలు,లిప్రారంభించిన-ఎమ్మెల్యే



**పాములపాడు డిసెంబర్ 26 పల్లె వెలుగు** :-పాములపాడు మండలంలోని, మద్దూరు గ్రామంలో క్రిస్మస్ పండుగ సందరరేగా ఏర్పాటు చేసిన పొట్టేల్ల పందేలను నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త.జయసూర్య రిబ్బన్ కటింగ్ చేసి, ప్రారంభించడం జరిగింది. ఈ సందరరేగా ఎమ్మెల్యే గిత్త. జయసూర్య మాట్లాడుతూ ఈ పండుగల పూట పొట్టేళ్ల పందాలను, కబడ్డీ, క్రికెట్, తదితర ఆటల పోటీలు నిర్వహించడం వలన యువకులకు, గ్రామ ప్రజలకు మంచి ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని, సంతోషాన్ని అందిస్తాయన్నారు. మంచి ప్రతిభాపాటవాలు చూపి, ఈ పోటీలలో గెలుపొందిన పొట్టేళ్ల యజమానులకు, యువతకు బహుమతులు పొందే అవకాశం దొరుకుతుంది అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజవర్గ సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, పాములపాడు మండల కన్వీనర్-జీ.రవీంద్రా రెడ్డి, మిట్టకందాల గ్రామ మాజీ సర్పంచ్ %ఉ% టిడిపి మండల నాయకుడు జి.హరిప్రసాద్ యాదవ్, పాములపాడు సి.గోవిందు,మోహన్ రెడ్డి,నారాయణ, ఎమ్మార్పీఎస్ నాయకులు లింగాల.స్వాములు, వెంకటస్వామి, పెద్దన్న, సురేష్ బాబు, పోలీస్ సిబ్బంది, గ్రామ మరియు మండల నాయకులు, ప్రజలు పాల్గొనడం జరిగింది.

## క్యాలెండర్ ను ఆవిష్కరించిన టిడిపి నాయకులు



**ఆళ్లగడ్డ: ప్రతినిధి డిసెంబర్ 26 పల్లె వెలుగు** పట్టణంలోని టిడిపి కార్యాలయంలో శ్రీ వాణి రామక ృష? శిల్ప శాల క్యాలెండర్ ను నిర్వాహకులు దురుగడ్డ జయక ృష? ఆచారి ఆధ్వర్యంలో తాలుకా టిడిపి యువ నాయకులు భార్గవ రామ్ భూమా జగద్విఖ్యాత్ రెడ్డి ఆవిష్కరించారు.. ఈ సందరరేగా భార్గవ్ రామ్ మాట్లాడుతూ అమరావతిలో జరిగే శిల్ప నిర్మాణ పనుల్లో ఆళ్లగడ్డ శిల్పులు ముందుకు వస్తే వారికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వడ్ల శ్రీనివాసులు ఆచారి పాల్గొన్నారు



## జ్ఞాన సముపార్జనతో జీవన్ముక్తి

**-ధర్మ ప్రచారకులు రాధా మనోహర్ దాస్**

**కర్నూలు బ్యూరో. డిసెంబర్ 26 . పల్లె వెలుగు** ):జ్ఞాన సముపార్జనతో జీవన్ముక్తి లభిస్తుందని, అదే నిజమైన ఆనందమని ధర్మ ప్రచారకులు రాధా మనోహర్ దాస్ స్వామి భక్తులకు ఉపదేశించారు. ధనుర్మాసం సందరరేగా కర్నూలు నగర శివారులోని గోదాగోకులం నందు జరుగుతున్న ధార్మిక కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. గోదా అంటే సకల సంపదలను ప్రసాదించే తల్లి అని, నియమనిష్టలతో భగవంతుడిని సేవించుకుంటే సకల సంపదలు మన వశమవుతాయని గోదాదేవి తన భక్తి మార్గం ద్వారా మనకు నిదర్శనంగా నిలిచిందన్నారు. ద్రవిడ వేదంగా విరాజిల్లుతున్న తిరుప్పావై పాశురాలు పారాయణం అనంత పుణ్యఫలమని, మధుర భక్తికి నిదర్శనమని అన్నారు. అఖండ విషు? సహస్రనామ పారాయణ సప్తాహంలో భాగంగా ఐదవ రోజు వివిధ గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గోదాగోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్త, చైర్మన్ పల్లెర్ల నాగరాజు, గోదాగోకులం సభ్యులు మహేశ్వర రెడ్డి, తల్లం సురేశ్, పాలాది వెంకట సుబ్రహ్మణ్యం, టి.శ్రీనాధ్, చిత్రాల వీరయ్య, వేముల జనార్దన్, భీమిశెట్టి ప్రకాశ్, లింగం క ృష?య్య, బాల సుధాకర్, వేదపండితులు రమేశ్ బట్టర్, కిరణ్ బట్టర్, మహిళా మండలి సభ్యులు ధర్మరాజు శైలజమ్మ, పాలాది విజయ, చంద్రకళ, తలుపుల సరితతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## ఘనంగా సీపీఐ శతజయంతి ఉత్సవాలు

**కొత్తపల్లి: డిసెంబర్ 26 పల్లె వెలుగు** మండల కేంద్రమైన కొత్తపల్లి గ్రామంలో ఉన్న బస్టాండ్ ఆవరణ లో సిపిఐ మండల కార్యదర్శి కేతం వెంకటేశివుడు యాదవ్ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ శతజయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకలలో ముందుగా జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఎన్నెన్నో సమరాలు ఎన్నెన్నో త్యాగాలకు వీరమని వినువీధి మన ఎరజెండా అని ఆయన అన్నారు. అంతేకాకుండా 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో ఆవిరభేంచి, ఆలాగే 2024 డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఎర్రజెండాకు లాల్ సలాం అన్నారు. ఎర్ర జెండా పేద ప్రజలకు అండగా ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు భీమలింగం, లింగమయ్య, నరసింహుడు, పుల్లయ్య నాయక్, శివ, వెంకట లింగం, గోవిందు, శివలింగం, మహేష్, శ్రీను, జయరాం, లింగస్వామి, వెంకట్ రాముడు, అంజి, ఐస్వామి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



## పందులతో పంట నాశనం

**రైతులకు హడలెత్తిస్తున్న గ్రామ పందులు..**

**మొక్కజొన్న, మినుముల పంట ను పాడు చేస్తున్న పందులు**

**గడివేముల న్యూస్:** ఆరుగాలం కష్టపడి సాగు చేస్తున్న పంటలు పందులకు ఆహారంగా మారడంతో అన్నదాతలు ఆందోళనలు చెందుతున్నారు.

పంటలపై.. పందులు దాడులు చేస్తూ రైతులకు హడలెత్తిస్తున్నాయి. పంట పొలాల్లో.. పందులు దాడులు చేస్తూ హడలెత్తిస్తున్న ఘటన.. గడివేముల మండల కేంద్రంలో చోటు చేసుకుంటుంది. గడివేముల గ్రామంలో చాంద్ భాష గ్రామ సమీపంలో 6 ఎకరాలు కౌలుకు తీసుకొని మొక్కజొన్న మినుములు సాగు చేస్తున్నాడు. గ్రామ సమీపంలో పొలాలు ఉండడంతో పందులు తొక్కిసలాడి పంటలను పూర్తిగా నాశనం చేశాయి. ఒక వైపు చల్లటి చలి మరో వైపు చీకట్లో పందులు స్వైర విహారం చేస్తుండడం వల్ల,పందుల బారి నుంచి పంటలను రక్షించుకునేందుకు అన్న దాతలు అగచాట్లకు గురవుతున్నారు. పలుమార్లు పందుల నిర్వాహకులకు హెచ్చరించిన వారు పట్టించుకోకపోవడంతో పందులు రైతుల పంటలను



నాశనం చేస్తున్నాయి. అధికారులు స్పందించి గ్రామంలో పందులను లేకుండా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు



## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు డీఎస్పి శ్రీనివాస్ రెడ్డి

**మహానంది డిసెంబర్ 26 పల్లె వెలుగు**

శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు క ృషి చేయాలని నంద్యాల డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహానంది పోలీస్ స్టేషన్‌లో గురువారం రికార్డుల తనిఖీ నిర్వహించారు. ఈ సందరరేగా ఎస్సై రామ్మోహన్ రెడ్డి,సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. మహానంది క్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఆలయ పరిధిలో ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.



## విద్యుత్ చార్జీల పెంపుపై గిరిజన నాయకులు పోరుబాటకు సిద్ధం కండి



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 26 . పల్లె వెలుగు** విద్యుత్ ఛార్జీల పెంపుపై వైఎస్ఆర్సిపి తలపెట్టిన పోరుబాట కార్యక్రమానికి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం కూడా మద్దతిస్తుందని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ కే బాల నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర?యాన్ని ఉపసంహరించుకునే వరకు పోరాడుతామన్నారు ప్రజల భాగ్యస్వామ్యంతో విజయవంతం చేసేందుకు తాము కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ చార్జీల భారాన్ని పేద ప్రజలపై మోపడం తగదు అన్నారు ఎన్నికల హామీల్లో విద్యుత్ చార్జీలు పెంచబోమని చెప్పి అధికారంలో రాగానే దాదాపు వేల కోట్ల రూపాయలు పేదలపై భారాన్ని మోపడం తగదన్నారు ఈ పెంచిన విద్యుత్ చార్జీల ఉపసంహరించుకోవాలని కోరుతూ నిరసన కార్యక్రమంలో తమ సంఘం కూడా పాల్గొంటుందని తెలిపారు. రాయలసీమలోని ఉన్న అన్ని బంజారా సంఘాలు కలుపుకొని ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## జనవరి 10 నుంచే సంక్రాంతి సెలవులు




**నంద్యాల రూరల్, డిసెంబర్ 26, పల్లె వెలుగు ::** ఏపీ లోని పాఠశాలలకు జనవరి 10 నుంచి 19 వరకు సంక్రాంతి సెలవులు ఉంటాయని ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ క ృషా?రెడ్డి తెలిపారు.

2024-25 విద్యా క్యాలెండర్ ప్రకారమే సెలవులు ఉంటాయని పేర్కొన్నారు.

వర్షాల కారణంగా పలు జిల్లాల్లో స్కూళ్లకు స్థానికంగా సెలవులు ఇచ్చినం దున ఈసారి 11-15 లేదా 12-16 తేదీల్లో సంక్రాంతి సెలవులు ఉంటాయని వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు.

సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.

# మైనారిటీ సంస్థల నిర్మాణాల కోసం రూ.26.13 కోట్లు విడుదల

**-మైనార్టీలను దగా చేసిన గత ప్రభుత్వం**

**-మైనార్టీల సంక్షేమానికి బృహత్తర ప్రణాళిక అమలు**


**-రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

అమరావతి. డిసెంబర్ 26 . పల్లె వెలుగు ):రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ ప్రధానమంత్రి జన వికాస్ పథకం(పీఎంజేవీకే) నిధులను సద్వినియోగం పరుచుకుని మైనారిటీ సంస్థల నిర్మాణాల కోసం తొలివిడతగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున రూ.26.13 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయడం జరిగిందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.ఈ మేరకు గురువారం అమరావతిలో నిధుల మంజూరు విషయంపై ఒక ప్రకటన విడుదల చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పీఎంజెవీకే పథకాన్ని కేంద్రం అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. ప్రధానమంత్రి జన వికాస్ పథకం కింద రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమం కోసం వివిధ నిర్మాణాలకు రూపకల్పన చేయడం జరిగిందని తెలిపారు.మైనారిటీల విద్యాభివ ృద్ధి కోసం బాల బాలికలకు జూనియర్ కళాశాలల ఏర్పాటు, సంక్షేమ హాస్టళ్లు, కమ్యూనిటీ హాల్స్, తదితర నిర్మాణాలను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు.గత ప్రభుత్వ హయాంలో మైనార్టీలు దగాకు గురయ్యారని, ఏ ఒక్క సంక్షేమ పథకానికి కూడా మైనార్టీలు నోచుకోలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమలు చేసిన పీఎంజీవీకే పథకానికి కూడా రాష్ట్ర వాటా కింద గత ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదు. పైగా కేంద్రం నిధులు కూడా దారి మల్లించడంతో మైనార్టీలకు చెందిన సంస్థల నిర్మాణాలు త్రిశంకు స్వర్గంలో నిలిచాయని అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేత ృత్వంలో మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం విప్లవాత్మకమైన రీతిలో వివిధ సంక్షేమ పథకాలను చేపట్టడం జరిగిందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. పీఎంజెవీకే నిధులతో చేపట్టే నిర్మాణాలతో మైనార్టీల కోసం ప్రత్యేకంగా విద్యాసంస్థలు నెలకొల్పితే వేలాది మంది మైనార్టీ విద్యార్థులకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. కేంద్ర నిధులను పూర్తిగా సద్వినియోగం



చేసుకునేందుకు అందుకు తగ్గట్లుగా సీఎం చంద్రబాబు నేత ృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికా బద్ధమైన చర్యలను తీసుకుంటున్నదని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగానే పీఎంజెవీకే పథకానికి తొలి విడతగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 26.13 కోట్లను విడుదల చేస్తూ ఈనెల 24వ తేదీన అధికారిక ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వివరించారు.

## మెగా మెమొరీ వర్క్ షాప్ లో బాల అకాడమీ పాఠశాల విద్యార్థిని విజయం



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 26 . పల్లె వెలుగు నంద్యాల జిల్లా తెలుగుపేటలో ఉన్న ఎన్టీఆర్ మున్సిపల్ టౌన్ హాల్లో 25/ 12/2024 వ తేదీన జరిగిన మెమరీ ఎన్సైమెంట్ వర్క్ షాప్ లో జరిగిన మెమొరీ గేమ్ లో బాల అకాడమీ పాఠశాల విద్యార్థిని ఎస్.రుమేష (8వ తరగతి) జేవిఎమ్ఈ ఎక్సలెంట్ అవార్డ్ అవార్డును సాధించింది.ఇందుకుగాను పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ మాధవీలత తమ పాఠశాల విద్యార్థినికి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు.

## మామిడి తోటలకు సస్యరక్షణ చర్యలు

నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 26 . పల్లె వెలుగు ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో మామిడి తోటలకు సస్య రక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నంద్యాల జిల్లాలో మామిడి సుమారు 15000 ఎకరాలలో సాగులో వున్నందున మామిడి తోటలు పూమొగ్గ దశ, పచ్చిపూత దశ మరియు పూత దశలో వున్న ద ృష్ట్యా ప్రస్తుత వాతావరణ పరిస్థితులకనుగుణంగా సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడినటువంటి అల్పపీడనం వలన గత 2-3 రోజులుగా రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురవటం జరిగిందని, అదే విధంగా అల్పపీడన ప్రభావం వలన గత 2-3 రోజులుగా అత్యల్ప ఉష్ణో?గ్రతలు 22.4సి %శీ% 25.1సి నమోదు కావడండం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల (మబ్బులు లేదా ముసురుతో కప్పబడిన వాతావరణం) వల్ల రసం పీల్చే పురుగుల ఉద ృతి మరియు తెగుళ్ళ ఉద ృతి అధికమయ్యే అవకాశం వుందన్నారు. రైతులందరూ ఉద్యాన శాఖ అధికారుల సూచనలను పాటించి చీడ పీడలను నివారించుకోవాలని కోరారు. మామిడి తోటలు పూమొగ్గ దశలో ఉన్నట్లయితే తేనె మంచు పురుగులు, పక్షికన్ను తెగులు, బూడిద తెగులు నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ మరియు క్లోరోథలోనిల్ 2 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. మామిడి తోట పచ్చిపూత దశలో వున్నట్లయితే తేనె మంచు పురుగు, పక్షికన్ను తెగులు మరియు బూడిద తెగులు నివారణకు థయామిథాక్సవ్ 0.3 గ్రా. లేదా బుప్రోఫెజిన్ 1.5 మి.లీ మరియు హెక్సాకోనజూల్ 2 మి.లీ లేదా కార్బండజిమ్స్, మాంకోజెబ్ కలిపి 2 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. ప్రస్తుతం మామిడి తోటలకు నీరు అందించడం నిలిపి వేయాలని, తోటలను కలుపు లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.





## ఘనంగా ధనుర్మాస పూజలు

నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 26 . పల్లె వెలుగు :కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ఈ ధనుర్మాసం మహా ప్రీతికరం అలాగే ముఖ్య విశేష రోజులలో ఒకటైన గురువారం స్వామి వారికి అత్యంత ప్రీతికరమైన తులసితో, లక్ష తులసి అర్చన,

తదుపరి గోదాదేవి అమ్మవారికి అత్యంత ప్రీతికరమైన "కూడారై" నివేదన అంటే అమ్మవారికి ప్రీతికరమైన బెల్లం పాయసం నివేదన, అర్చక స్వాములు శ్రీ వారి దివ్య రూపం వచ్చే విధంగా అమర్చిన విధానం భక్తులను భక్తి పారవశ్యంతో పొంగి పోయారు.భగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు సూరయ్య కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ అశేషభక్తజనంతో గోవింద నామాలతో, ఆనంద నిలయం మారు మోగిపోయింది.దివ్య మంగళహారతులతో కార్యక్రమం ముగిసింది.పిదప పాలకవర్గం వారు వచ్చిన భక్తులకు నివేదించిన పాయసం అందరికీ అందజేశారు.

## పేద ప్రజల పక్షాన ఎర్ర జెండా

### ఘనంగా సిపిఐ వందేళ్ళ వేడుకలు



జూపాడుబంగ్లా డిసెంబర్ 26 పల్లె వెలుగు పేద ప్రజల పక్షాన నిలబడి అనేక ఆటుపోట్లను ఎదుర్కొని నిలబడిన ఎర్ర జెండా సిపిఐ అని ఒడిదుడుకులను ఎదుర్కొని నిలబడి లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర ఉంది అన్నారు. బుధవారం జూపాడు బంగ్లా మండలంలోనీ తంగేడంచ, చాబోలు, బంగ్లా లో సిపిఐ శత జయంతి వేడుకలు జెండావిష్కరణ లతో ఘనంగా నిర్వహించారు. అనంతరం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం,అణగారిన వర్గాల విముక్తి కోసం అనేక పోరాటాలు నిర్వహించిన ఘన చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని1925 డిసెంబర్ 26 కాన్పూర్ లో ఆవిర్భవించి

దేశంలో వందేళ్ళ చరిత్ర కలిగిన పార్టీలు కాంగ్రెస్, తర్వాత సీపీఐ మాత్రమేనని తెలిపారు.అనేకమంది నాయకులు, కార్యకర్తలు జైలుకెళ్లారని,కొందరు ప్రాణాలు సైతం త ృణప్రాయంగా అర్పించారని అన్నారు. ఆ పోరాటంలో పాల్గొన్న వారందరినీ స్వాతంత్ర సమరయోధులుగా గుర్తించారని తెలిపారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళలకు మండలానికి చెందిన యువత బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో తంగడంచ గ్రామ శాఖ కార్యదర్శి దివాకర్,సలీం,మనోహర్, చాబోలు గ్రామ శాఖ నాయకులు రమణ, నాగన్న,శేఖర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి వేడుకలను మొక్కల ద్వారా లేదా విద్యా సామాగ్రి ద్వారా జరుపుకుందాం




నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 26 పల్లె వెలుగు ):జనవరి వేడుకలను మొక్కలతో లేదా విద్యా సామాగ్రితో జరుపుకుందాం అనే సందేశంతో కూడిన రెడ్ క్రాస్ సొసైటీ ముద్రించిన పోస్టర్లను నంద్యాల జిల్లా కలెక్టర్ గౌరవ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ రాజకుమారి గనియ కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు .జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన సంవత్సరం వేడుకలను మొక్కల ద్వారా జరుపుకొని నంద్యాల జిల్లాలో పర్యావరణ పరిరక్షణ కోసం క ృషి చేద్దామని లేదా ప్రభుత్వ స్కూల్స్ లో, హాస్టల్స్ లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలలో ఉపయోగపడే విధంగా జామెంట్రీ బాక్స్, రఫ్ నోట్ బుక్స్ లాంటి విద్యాసామాగ్రిని అందజేయడం ద్వారా పేద విద్యార్థులకు సహకరించవచ్చు అని అన్నారు.అలాగే రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీకి రెండు స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, జనవరి వేడుకల రోజున సేకరించిన మొక్కలను, విద్యాసామాగ్రిని రెడ్ క్రాస్



సొసైటీ కి అందజేయాలని రెడ్ క్రాస్ వారు ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటుతారని, విద్యాసామాగ్రిని విద్యార్థులకు పంచుతారని సూచించారు .ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, ప్రధాన కార్యదర్శి/డిస్టిక్ కోపరేటివ్ ఆఫీసర్ వెంకటసుబ్బయ్య, జిల్లా కోశాధికారి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు గెలుపు ఓటమి నీ సమానంగా స్వీకరించాలి.... ఎమ్మెల్యే గిత్త



**-రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం గ్రామీణ క్రీడలను ప్రోత్సహిస్తుంది.**

మిడుతూర్ డిసెంబర్ 26 పల్లె వెలుగు క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని నందికొట్కూరు గిత్త జయ సూర్య పిలుపునిచ్చారు. మిడుతూరు మండలంలో ని చౌటుకూరు గ్రామంలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఏబీఎం చర్చ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంతర్ జిల్లా కబడి పోటీలను గురువారం ఎమ్మెల్యే జయ సూర్య ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గెలుపు ఓటములతో సంబంధాలు లేకుండా క్రీడలను క్రీడాకారులు ఆడాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కబ్బడి క్రీడలను ఇంత పెద్ద ఎత్తున నిర్వహించడం హ ర్షించదగ్గ విషయమన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత క్రీడలను ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందన్నారు. దీని ఫలితంగా గ్రామీణ ప్రాంతాలలోని కబడి క్రీడాకారులు ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఆయన ఆకాంక్షించారు. నందికొట్కూరు నియోజకవర్గం లో గ్రామీణ ప్రాంతాలలో జరిగే పర్వదినాలు ,తిరునాళ్ల సందర్భంగా ఏర్పాటు చేసే క్రీడా పోటీలకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి,మండల టిడిపి కన్వీనర్ ఖాతా రమేష్ రెడ్డి, రమణారెడ్డి ,సర్వోత్తమ్ రెడ్డి ,ఇద్రుస్, స్వామి రెడ్డి, భూపాల్ రెడ్డి ,రంగారెడ్డి ,సుధాకర్, ఏబీఎం సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## కొత్తూరు సుబ్బరాయుని ఆలయమునకు నూతన జీరో?ద్ధరణ కమిటీ ఏర్పాటు..!



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 26 . పల్లె వెలుగు :ప్రముఖశైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలసియున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానమునకు నూతన జీరో?ద్ధరణ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈవో యం.రామక్రిష? బుధవారం తెలిపారు. దేవదాయశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ జీవో నెంబర్ 903 మేరకు తొమ్మిది మంది సభ్యులతో కూడిన జీరో?ద్ధరణ కమిటీని నియమించినట్లు ఆయన తెలిపారు. జీరో?దరణ కమిటీ చైర్మన్ గా మిలిటరీ సుబ్బారెడ్డి, కోశాధికారిగా నాగపుల్లయ్య, సభ్యులుగా బి.రాజేశ్వరమ్మ, ఎన్.సుబ్బారెడ్డి, ఎ.పెద్ద సుబ్బరాయుడు, జి.రామసుబ్బయ్య, టి.పుల్లయ్య, సి.మద్దిలేటి, ఎస్.దిబ్బ నరసింహులు ని నియమించినట్లు వారితో బుధవారం తొలి సమావేశం నిర్వహించి అభివ ృద్ధి పై చర్చించినట్లు ఆలయ ఈవో తెలిపారు.

# ఘనంగ కంప్యూటర్ పితామహుడు చార్లెస్ బాబేజ్ జన్మదిన వేడుకలు



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 26 . పల్లె వెలుగు** ):నంద్యాల స్థానిక రామక ృష? డిగ్రీ కళాశాల నందు గురువారం నాడు కంప్యూటర్ పితామహుడు చార్లెస్ బాబేజ్ జన్మదిన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామక ృషా?రెడ్డి , కళాశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.ముందుగా ఈ కార్యక్రమాన్ని కంప్యూటర్ పితామహుడు అయిన చార్లెస్ బాబేజ్ చిత్ర పటానికి పూలదండ వేసి ,నమస్కరించుకుని కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి రామక ృషా?రెడ్డి మాట్లాడుతూ ఫాదర్ ఆఫ్ ది కంప్యూటర్ అయిన చార్లెస్ బాబేజ్ జన్మదిన కార్యక్రమాన్ని జరుపుకుంటున్నాము.బాబేజీని “కంప్యూటర్ యొక్క తండ్రి”గా పరిగణిస్తారు ఈయన ఒక గణిత శాస్త్రజ్ఞుడు, తత్వవేత్త, ఆవిష్కర్త మరియు మెకానికల్ ఇంజనీర్, బాబేజ్ డిజిటల్ ప్రోగ్రామబుల్ కంప్యూటర్ భావనను రూపొందించారు అతను మొదటి మెకానికల్ కంప్యూటర్, డిఫరెన్స్ ఇంజిన్‌ను కనిపెట్టిన ఘనత పొందాడు, ఇది చివరికి మరింత సంక్లిష్టమైన ఎలక్ట్రానిక్ డిజైన్‌లకు దారితీసింది. ఆధునిక కంప్యూటర్ల యొక్క ముఖ్యమైన ఆలోచనలు అతని విశ్లేషణాత్మక ఇంజిన్‌లో కనిపిస్తాయి, జాక్వర్డ్ మగ్గం నుండి బహిరంగంగా అరువు తెచ్చుకున్న సూత్రాన్ని ఉపయోగించి ప్రోగ్రామ్ చేయబడింది. ఇప్పుడు ఉన్న జనరేషన్ లో ఎక్కువగా కంప్యూటర్ మీదనే ప్రతి ఒక్క పని నడుస్తుంది,ఎక్కువగా




కంప్యూటర్ లానే ఉపయో గిస్తున్నారు.

చార్లెస్ బాబేజ్ మొదట కంప్యూటర్స్ ని గణితంలో ఉన్న కాల్కులేషన్ వంటి వాటి కోసం వీటిని తయారు చేయడం జరిగింది. ఆయన ఎంతో కష్టపడి ఎన్నో విషయాలు తెలుసుకొని కంప్యూటర్ లను తయారుచేశారు,ఆయన క ృషి వల్లనే మనం ఈరోజు వీటిని ఉపయోగించుకోగాలుగుతున్నం అన్నారు.

## శ్రీశైలం గౌడ సత్రం సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయండి

**పాములపాడు డిసెంబర్ 26 పల్లె వెలుగు**: శ్రీశైల గౌడ సత్రా సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని గౌడ సంఘం నాయకులు తెలిపారు బుధవారం గౌడ సంఘం సభ్యులు మాట్లాడుతూ

రెండు తెలుగు రాష్ట్రాల యావత్తు గౌడ కులస్తులందరికీ తెలియజేయడమేమనగా గౌరవనీయులు పెద్దలు “ కేఈ ప్రభాకర్ “ గారి ఆధ్వర్యంలో, కె.ఈ. కుమార్ గారి అధ్యక్షతన శ్రీశైల గౌడ సత్ర సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేయుటకు ప్రస్తుత కమిటీ సభ్యులు అందరూ కలిసి నిర?యించుకుని, ఈ యొక్క సమావేశమును కర్నూలు నందు నిర్వహించడం జరుగుతున్నది. ఈ యొక్క సమావేశం జనవరి 8వ తేదీ అనగా బుధవారం ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమగుచున్నది. కావున రెండు తెలుగు రాష్ట్రాల గౌడ సోదరులు మరియు శ్రీశైల గౌడ సత్ర డోనర్స్ మరియు రెండు తెలుగు రాష్ట్రాల గౌడ సంఘం ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు అందరూ ఈ యొక్క సమావేశమునకు హాజరయ్యి ఈ యొక్క సమావేశాన్ని విజయవంతం చేసి, సత్ర భవిష్యత్తును కాపాడగలరని తెలియజేస్తున్నాము. శ్రీశైల క్షేత్రంలో ఇటువంటి సర్వసభ్య సమావేశాలు జరుపుటకు అనుమతులు లేని కారణంగా కర్నూలు లో పెట్టడం జరుగుతున్నది.కావున అందరూ గమనించగలరు.

మీటింగ్ జరుగు ప్రదేశం టిఆర్సి కన్వెన్షన్ ఎదురుగా,కర్నూలు, బెంగుళూరు హైవే,దూపాడు, దగ్గర కే.ఈ.ప్రభాకర్ గారి హౌస్ నందు గమనిక : మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు

# సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రెండు పార్టీల విలీన సభను జయప్రదం చేయండి

**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 26 పల్లె వెలుగు** :డిసెంబర్ 28వ తేదీ హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం నందు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రెండు పార్టీల విలీన సభను నిర్వహిస్తున్నట్టు ఆ పార్టీ నంద్యాల డివిజన్ కార్యదర్శి ఎం శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు.దీనికి సంబంధించిన వాల్ పోస్టర్లను గురువారం స్థానిక ఏపీటీఎఫ్ కార్యాలయం నందు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి ఎం శంకర్ మాట్లాడుతూ మార్క్సిజం లేని నిజం మావో ఆలోచన విధానం ప్రతిఘటన పోరాటాల లక్ష్యంగా నిర్మితమైన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీలు నూతన ప్రజాస్వామ్య విప్లవ సాధన కొరకు అలుపెరుగని పోరాటాలు నిర్వహించి వేలాది ఎకరాల భూములను నిరుపేదలకు పంచినటువంటి ఘనత విప్లవ పార్టీ అయినా సిపిఐ ఎంఎల్ పార్టీకి దక్కుతుందని ఆయన తెలిపారు.దేశంలోని చీలికలుగా ఉన్న విప్లవ సంస్థలను పార్టీలను ఐక్యపరుస్తూ ఐక్య కార్యాచరణ ఐక్య ఉద్యమాలకు పూనుకున్నదని దీనిలో భాగంగానే రెండు న్యూ డెమోక్రసీ పార్టీలు 28వ తేదీన విలీనం అవుతున్నట్లు ఆయన తెలిపారు.ఈ ఐక్యత తోనే ఆగకుండా భవిష్యత్తులో ప్రతిఘటన పోరాటాలను మరియు వర్గ పోరాటాలను నిర్మించేందుకు ప్రజలను మరింత చైతన్యవంతులను చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక కార్మిక




వ్యతిరేక రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలకు తమాయక్తం చేయాలని కార్యకర్తలను చైతన్య పరుస్తూ వర్గ పోరాటాలను చైతన్య పరచడానికి ఈ ఐక్య త మరింత దోహదపడుతుందని ఆయన తెలిపారు .

## గుర్తు తెలియనిమగ శవం లభ్యం



**పాములపాడు డిసెంబర్ 26 పల్లె వెలుగు** పాములపాడు మండలం వెంపెంట పొలిమేర మరియు వెలుగోడు పెద్ద బ్రిడ్జికి మధ్యలో తెలుగు గంగ కాలువలో (వి బి ఆర్)ఒక గుర్తుతెలియని మగ శవం లభ్యం అయినట్లు ఎస్సై సురేష్ బాబు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసదరు వ్యక్తి వయస్సు సుమారు 40 నుండి 50 సం. లు ఉండును. కాలువలో పడి 3 లేక 4 రోజులు అయివుంటుంది.

ఆచూకి తెలిసిన వారు ఎస్సై పాములపాడు సెల్ : 9121101184, ఆత్మకూరు రూరల్ సీఐ సెల్.:9121101181 కు సమాచారం తెలియజేయగలరు.

# 600 లీటర్లు బెల్లపు ఊట ధ్వంసం,,సీఐ కిషోర్ కుమార్,



**ఆత్మకూరు డిసెంబర్ 26 పల్లె వెలుగు** మండల పరిధిలోని సిద్దాపురం గ్రామ అడవి ప్రాంతంలో భువనాసి వంక గురువారం సారా స్థావరాలుపై దాడులు నిర్వహించారు,, తయారుసిద్ధంగా ఉన్న600, లీటర్లబెల్లంఊటను నంద్యాలజిల్లాఎక్సైజ్.సూపరింటెండెంట్ రవికుమార్,అదేశాల మేరకు సిఐ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో దాడలు నిర్వహించారు,

ఈసందర్భంగాఎక్సైజ్.సిఐ కిశోర్ కుమార్ మాట్లాడుతూ నాటు సారా తయారు సిద్ధంగా ఉన్న బెల్లపు ఊటను ధ్వంసం చేసికేసునమోదుచేశామన్నారు, నాటసార తయారీ విక్రీయం రవాణా చట్టరితే నేరమని అన్నారు అలాగే సార త్రాగడం ప్రాణాంతకం అని ఎన్నో కుటుంబాలు సారా వల్ల చిన్న భిన్నమై న సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు,.ప్రతి గ్రామానికి సారా లేని గ్రామంగా తీర్చిదిద్దేందుకే ఆయా గ్రామాల ప్రజలకు సహకరించి సారాను పూర్తిగా నిర్మించడంలో భాగస్వాములు కావాలని కోరారు, సారాపై ఎలాంటి సమాచారం తెలిపిన

9440902585,9177299067, 8328307774. నంబర్లకు తెలియజేయాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు, ఈ దాడులలో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లు వీరస్వామి, జగదీష్,వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## శనేశ్వర స్వామి దేవాలయం శని త్రయోదశి పూజలు



**కర్నూలు బ్యూరో. డిసెంబర్ 26 . పల్లె వెలుగు** :ఓం శ్రీ శనేశ్వరాయ నమః 28.12.24 శనివారం రోజు కర్నూలు సంకల్ బాగ్ హరిహర క్షేత్రం ప్రక్కన కొలువైనటువంటి శ్రీ శనేశ్వర స్వామి దేవాలయం నందు శని త్రయోదశి పూజ కార్యక్రమం పురస్కరించుకుని ఉ.6:30 నుండి 9.00 గం.వరకు భక్తులు తమ స్వహస్తాలతో స్వామివారికి తైలాభిషేకం చేసే అవకాశం కల్పించబడినది శనేశ్వర స్వామి దేవాలయం ,గీతా ప్రచార సంఘం కర్నూల్అధ్యక్షులు రమణ తెలిపారు.ఈ పూజా కార్యక్రమానికి సంబంధించినటువంటి పూజా సామాగ్రి అంత దేవస్థానం వారు ఏర్పాటుచేశారు కావున యావత్ భగవత్ బంధువులందరూ వచ్చి ఆ శనేశ్వర స్వామి అభిషేక కార్యక్రమంలో పాల్గొని అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించవలసిందిగా కోరడమైనది వివరములకు 8121227855.

## ఎం ఎస్ ఎం ఈ సర్వేను త్వరగా పూర్తి చేయాలి...

### ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి....



**వెలుగోడు డిసెంబర్ 26 పల్లె వెలుగు** వెలుగోడు మండల కేంద్రంలోని సచివాలయం 3 ను ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు హాజరు రిజిస్టర్ రికార్డల ను పరిశీలించారు. సచివాలయంలో ఉన్న సిబ్బందితో హౌస్ హెల్డ్ జియో టాకింగ్ సర్వే, ఎం ఎస్ ఎం ఈ సర్వేల పురోగతి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎం ఎస్ ఎం ఈ సర్వేను పరిశీలించారు పురోగతి 100% సాధించాలని సచివాలయ సిబ్బందికి ఎంపీడీవో ఆదేశించారు.

# అత్యంత భక్తిశ్రద్ధలతో సంపూర్ణ భగవద్గీత పారాయణ యజ్ఞం





## -ఆధ్యాత్మికతతోనే శాశ్వత ఆనందం

**కర్నూలు బ్యూరో. డిసెంబర్ 26 .పల్లె వెలుగు** ):ఆధ్యాత్మికతతోనే శాశ్వతమైన ఆనందాన్ని పొందగలము గురువారం సఫల ఏకాదశి సందర్భంగా కర్నూలు నగరం, సంకలాగ్ లోని గీతాప్రచార ధామం నందు ప్రతి నెల ఏకాదశి సందర్భంగా నిర్వహిస్తున్న సంపూర? భగవద్గీత పారాయణ యజ్ఞాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు భగవద్గీత మానవాళికి అందించిన సందేశం గురించి వివరిం చారు. ఈ కార్యక్రమంలో గీతా ప్రచార సంఘం అధ్యక్షులు గీతారత్న అవార్డు గ్రహీత డి.వి.రమణ మాట్లాడుతూ ధార్మిక చింతనకు ప్రతి రోజు ఎంతో కొంత సమయం కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గీతా ప్రచార సంఘం సభ్యులు ఇల్లూరు రమణ, సింహాద్రి రమేష్, మహాబలేశ్వర్ తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు . భక్తులందరికీ ఏకాదశి ప్రసాదాన్ని అందించారు.

## సార్ తాగేందుకు నీరు ఇవ్వండి



**కొత్తపల్లి: డిసెంబర్ 26 పల్లె వెలుగు** తాగేందుకు నీళ్లులేక ఇబ్బంది పడుతున్నామని, తాగేందుకు నీరు ఇవ్వండి. సార్అని గిరిజనులు రవణమ్మ, నాగలక్ష్మీ, భారతమ్మ, దేవమ్మ, లక్ష్మీదేవి, క ృష?వేణిలు కోరుతున్నారు. గురువారం మండలంలోని శివపురం గూడెంలో నీటికులాయి దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదురోజుల నుంచి గూడెంలో తాగేందుకు, నిత్యవసరాలకు నీటి సరఫరా లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. అధికారులకు ఎన్నో మార్లు మొరపెట్టుకున్న పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. మూడురోజుల క్రిందట విద్యుత్మోటర్ స్టాటర్ను తీసుకొని రిపేరి చేయిస్తామని తీసుకువెల్లారే గాని ఇంతవరకు తీసుకురాలేదని వాపోయారు. గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి గూడెంకు నీటి సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

## అందరి సహకారంతో పురోగాభివృద్ధి చెందాలి ఆర్ ఎం నరసింహ రావు

**మహానంది డిసెంబరు 26 .పల్లె వెలుగు** అందరి సహకారంతో బ్యాంక్ రోజు రోజుకు పురోగాభివ ృద్ధి చెందాలని యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ నరసింహరావు కోరారు.నంద్యాల జిల్లా మహానంది పుణ్యక్షేత్రంలో ఉన్నటువంటి యూనియన్ బ్యాంక్ ను గురువారం కొత్త భవనం లోకి మార్చారు.ఈ సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి బ్యాంకు ను ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ ఖాతాదారులు ఉన్నత స్థాయికి చేరాలన్నదే తమ ధేయమన్నారు.డిపాజిట్లకు 7.2 వడ్డీ ఇవ్వడం జరుగుతుందన్నారు.యూనియన్ బ్యాంక్ సంపూర? పథకం ద్వారా డిపాజిట్ దారులకు 7.30 వడ్డీ ఇవ్వడం జరుగుతుందన్నారు.ముద్ర లోన్లు,ఎస్ హెచ్ జి,హౌసింగ్, వ్యవసాయ లోన్లను ఇవ్వడం జరుగుతుందన్నారు.వ్యవసాయ భూములు కలిగిన రైతులకు టు వీలర్ మొదలుకొని నాలుగు చక్రాల వాహనాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ శేషపణి,బ్రాంచ్ మేనేజర్ చంద్రశేఖర్,ఏపిజిబి మేనేజర్ హరీష్ ,మహానంది దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ గంగిశెట్టి మల్లికార్జున,దేవస్థానం సూపర్డెంట్ శశిధర్ రెడ్డి,నాగభూషణం,ఖాతాదారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## అహోబిలం అడవులలో సారా తయారీ స్థావరాల పై దాడులు



**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 26, పల్లె వెలుగు** ఆళ్లగడ్డ ఎక్సైజ్ అధికారులు గురువారం ఆళ్లగడ్డ మండలం లోని అహోబిలం అటవీ ప్రాంతం లో నాటు సారా తయారీ స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ఎక్సజ్ ఇన్స్పెక్టర్ వై విజయ కుమార్, ఎస్ ఐ లు సరస్వతి, శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొని సుమారు 400 లీటర్ల బెల్లపు ఊటను ద్వ%శీ%సం చేశారు.

Editer :M Mahesh Babu, Sai Aishwaryam Apartment,Near Bharatha Matha Temple B block,Flat no 105, Tekke,Nandyal- (Dist)AP Pin.code:518501 Cell No: 9849499960 9059696959